నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 17 ఫిబ్రవరి 2026 పేజీలు 10


### కుష్టు వ్యాధి నిర్మూలనకు

# పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

### -ఎన్.హెచ్.ఆర్.సి. స్పెల్ లెప్రసి మానిటర్ ప్రదీప్‌కుమార్ నాయక్...






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కుష్టు వ్యాధి నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టి,రోగులకు మెరుగైన వైద్యం అందించటమే మన ముందున్న లక్ష్యమని ఎన్.హెచ్.ఆర్.సి. లెప్రసీ స్పెషల్ మానిటర్ ప్రదీప్‌కుమార్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈనెల 16వ తేదినుంచి 21వ తేదివరకు హైదరాబాద్, రంగారెడ్డి,మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో పర్యటించనున్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవార వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరితోకల్సి ఆయన పాల్గొన్నారు. కుష్టు వ్యాధి నియంత్రణ చర్యలు అమలు,వ్యాధి బారినపడిన వ్యక్తుల మానవ హక్కుల పరిరక్షణ అంశాలను జిల్లా కలెక్టర్‌తోకల్సి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా స్పెషల్ లెప్రసీ మానిటర్ ప్రదీప్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి బారినడిన వ్యక్తుల హక్కులు,గౌరవం,సామాజిక సమానత్వాన్ని పరిరక్షించడం ఎన్.హెచ్.ఆర్.సి. ముఖ్య బాధ్యతఅని ఆయన చెప్పారు. కుష్టు వ్యాధి ఆనేది ప్రాచీన కాలంనుంచి వస్తున్న వ్యాధిఅని, ఇది పూర్తిగా నయం చేయగలిని వ్యాధిఅని,సమాయానికి మెరుగైన ఔషధ చికిత్స అందిస్తే పూర్తి స్థాయిలో నివారణ సాధ్యమన్నారు. ఆలస్యంగా గుర్తించబడితే శాశ్వత వికలాంగతకు దారితీయవచ్చని, కుష్టు వ్యాధిని కేవలం వైద్య సమస్యగా కాకుండా, అపోహాలు, సామాజిక వివక్షతో ముడిపడిన సామాజిక సమస్యగా కూడా పరిగణించవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో అవగాహన పెంపు,తొందరగా గుర్తింపు,గౌరవ ప్రద పునరావాసం,ఆరోగ్య సేవలకు సులభ ప్రాప్తి,సామాజిక భద్రత పథకాలు,విభాగాల మధ్య సమన్వయంతో హక్కుల అధారిత సమగ్ర ధృక్పథం అవలంబి ంచాలన్నారు.

మిగతా 3లో

### "క్రీడలు యువతకు

# మానసిక ఉల్లాసం కలిగిస్తాయి"





### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్: క్రీడలు యువతలో మానసిక ఉల్లాసాన్ని పెంపొం దించడమే కాక, స్నేహపూరిత వాతావరణాన్ని నెలకొల్పు తాయని కూకట్ పల్లి నియోజ కవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొ న్నారు. ఆయన జన్మది నోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ కార్పొరేటర్లు సమిష్టిగా బాలానగర్ డివిజన్‌లో నిర్వహిస్తున్న యం కెఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే మొదటి బాల్ వేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు అన్ని డివిజన్ల నుంచి 10 జట్లతో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు కార్యకర్తల మధ్య సౌహార్ధాన్ని పెంచుతాయని ఆయన తెలిపారు.

మిగతా 3లో

# జనవాసాల మధ్య ప్లాస్టిక్ గోదాం

- ఇబ్బందుల్లో సాగర్ కాంప్లెక్స్ బి బ్లాక్ వాసులు
- తొలగించాలంటున్న కాలనీ వాసులు
- అధికారులు చర్యలు తీసుకోవాలి : కౌలె జగన్నాథం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ ఫేస్ - 2 లో ఉన్న ప్లాస్టిక్ గోదాం మూలంగా కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జనవాసాల మధ్య ఉన్న గోదాంను తొలగించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

మిగతా 3లో



### ప్రజా సమస్యలను

# సత్వరమే పరిష్కరించాలి



### -జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి..

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజావాణి ఆర్జీల పరిష్కారంలో జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకంగా డి.ఆర్.ఓ. వెంకటాచారితోకల్సి పాల్గొని నేరుగా ప్రజలనుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆర్జీలపై అధికారులు శాఖల వారిగా పరిశీలించి సత్వరమే సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుంచి మొత్తం 238 ఆర్జీలను స్వీకరించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ పి.డి. ఆశోక్ చక్రవర్తి, హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటి, జిల్లా సంక్షేమ అధికారులు జి. ఆశన్న, కోటాజీ,ఇలియాస్ అహ్మద్,ప్రవీణ్‌కుమార్,జిల్లా పరిశ్రమల శాఖ జి.ఎం. పవన్‌కుమార్‌తోపాటు వివిధ శాఖల అధికారులు,ఆర్జీదారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురునానక్ విశ్వవిద్యాలయంలో సిస్కో నెట్‌వర్కింగ్ అకాడమీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా సమీపంలోని గురునానక్ విశ్వవిద్యాలయం తెలంగాణలో మొట్టమొదటి ' సిస్కో నెట్‌వర్కింగ్ అకాడమీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్" ను సోమవారం నాడు లాంఛనంగా ప్రారంభించింది. ఈ సందర్భంగా గురునానక్ వర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ హెచ్.ఎస్. సైని మాట్లాడుతూ, "గురునానక్ విశ్వవిద్యాలయంలో సిస్కో నెట్‌వర్కింగ్ అకాడమీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించడం మాకు గౌరవంగా ఉంది. ఈ సహకారం మా విద్యార్థుల సాంకేతిక మరియు పరిశ్రమ సంసిద్ధతను గణనీయంగా పెంచుతుంది, వారు ప్రపంచ కెరీర్‌లలో విజయం సాధించడంలో సహాయపడుతుంది." అని అన్నారు. అనంతరం సిస్కో నెట్ వర్కింగ్ అకాడమీ, ఏపీజేసీ రీజినల్ మేనేజర్ మార్సెల్లా ఓ'షియా మాట్లాడుతూ "డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించడం మరియు రేపటి ఉద్యోగాల కోసం యువతను శక్తివంతం చేయడం అనే సిస్కో లక్ష్యాన్ని ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రతిబింబిస్తుంది. సిస్కో యొక్క నిరూపితమైన నెట్‌వర్కింగ్ అకాడమీ పాఠ్యాంశాలను గురునానక్ విశ్వవిద్యాలయం యొక్క బలమైన విద్యా పర్యావరణ వ్యవస్థతో అనుసంధానించడం ద్వారా, మేము విద్యార్థులకు విజయానికి బలమైన మార్గాలను నిర్మిస్తున్నాము" అని తెలిపారు. సిస్కో నెట్‌వర్కింగ్ అకాడమీ, ఇండియా ు సార్క్ హెడ్ ఇష్వేందర్ సింగ్ మాట్లాడుతూ "సిస్కో నెట్‌వర్కింగ్ అకాడమీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించడానికి గురునానక్ విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం కుదుర్చుకోవడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ చొరవ నేటి అభివృద్ధి చెందుతున్న ఉద్యోగ మార్కెట్‌కు అవసరమైన డిజిటల్ మరియు నెట్‌వర్కింగ్ నైపుణ్యాలతో యువతను శక్తివంతం చేయాలనే మా లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళుతుంది. సిస్కో యొక్క ప్రపంచ పాఠ్యాంశాలను విశ్వవిద్యాలయం యొక్క విద్యా బలాలతో కలపడం ద్వారా, మేము విద్యార్థులకు నెట్‌వర్కింగ్, సైబర్ భద్రత మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలలో కెరీర్‌లను నిర్మించడానికి మార్గాలను సృష్టిస్తున్నాము ,






ఇది భారతదేశ భవిష్యత్తు విద్యార్థుల కృషి అర్థవంతమైన ప్రభావాన్ని చూపుతుంది." అని తెలిపారు.

# రైలు- రోడ్డు ట్రాఫిక్ భద్రతను పటిష్టపరచడానికి రైలు పట్టాల వద్ద అతిక్రమణపై ప్రత్యేక దృష్టి

**దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ**




హైదరాబాద్, మేజర్ న్యూస్ : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ జోన్‌లో రైలు పట్టాల వద్ద జరుగుతున్న అతిక్రమణ సంఘటనలపై నొక్కి చెబుతూ, అతిక్రమణ సంఘటనలపై మరింత అప్రమత్తంగా ఉండాలని, రైళ్ల సురక్షితమైన కార్యకలాపాలు, రోడ్డు ట్రాఫిక్ భద్రతను పటిష్టపరచడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. జనరల్ మేనేజర్ రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత కోసం తీసుకోవలసిన చర్యలపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో నిర్వహించారు. ఈ సమీక్షాసమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్ , వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి.ఆర్.ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ రైళ్లు సజావుగా నడవడానికి, లెవల్ క్రాసింగ్‌ల వద్ద భద్రతను పెంచడానికి జోన్ వ్యాప్తంగా చేపట్టిన వివిధ భద్రతా డ్రైవ్‌లపై ప్రధానంగా దృష్టి సారించారు. భద్రతను బలోపేతం చేయడంపై చర్చిస్తూ, నాన్ ఇంటర్ లాకింగ్ లెవల్ క్రాసింగ్‌లను ఆర్.ఓ.బిలు/ఆర్యుబిలతో భర్తీ చేయడానికి , సంబంధిత విభాగాలతో సమన్వ యంతో ఖచ్చితమైన ప్రణాళికను ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు. జనరల్ మేనేజర్, సరుకు రవాణాపై చర్చిస్తూ, లోడ్ చేస్తున్నప్పుడు అవసరమైన అన్ని భద్రతా జాగ్రత్తలు/ భద్రతా మార్గదర్శకాలను పాటించేలా చూసుకోవాలని, ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా చూసుకోవాలని డివిజన్లను ఆదేశించారు. ఈ విషయంలో, అధికారులు/పర్యవేక్షకులు భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా ప్రైవేట్ సైడింగ్ అధికారులతో సంభాషించాలని ఆదేశించారు. జనరల్ మేనేజర్, కోచ్‌లు ు ప్లాట్‌ఫారమ్‌లలో శు భ్రత, పరిశుభ్రతను నిర్ధారించడంపై సమీక్ష నిర్వహించారు. జోన్‌లో అగ్నిమాపక భద్రత, కేబుల్ నష్టాలు, సిగ్నల్ పరికరాల నిర్వహణ పనులపై కూడా ఆయన చర్చి ంచారు.రైల్వే ఆస్తుల భద్రతను పటిష్టపరచడానికి, సమయపాలనను మెరుగుపరచడానికి షెడ్యూల్ ప్రకారం భద్రతా కార్యకలాపాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# కౌటికె విఠల్ ఆధ్వర్యంలో సిర్నా సువర్ణ జన్మదిన వేడుకలు

**వెయ్యి మందికి సహపంక్తి భోజనాలు**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతీయ జీవిత బీమా సంస్థలో చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్‌గా సేవలందిస్తున్న కౌటికె విఠల్ ఆధ్వర్యంలో, ఆర్ఎస్ బ్రదర్స్ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యజమానురాలు సిర్నా సువర్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వెయ్యి మందికి సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు. పాలసీదారుల జన్మదినాలను సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం కౌటికె విఠల్ ప్రత్యేకతగా నిలుస్తోంది. ఈ కార్యక్రమం బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ పరిసరాల్లో సేవకులు, అన్నార్తుల సమక్షంలో నిర్వహించగా, రిబ్బన్ కటింగ్, కేక్ కటింగ్ అనంతరం భోజన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్ఐసీ హైదరాబాద్ డివిజన్ సిటీ బ్రాంచ్--16 డెవలప్మెంట్ ఆఫీసర్ శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శంకర్ మాట్లాడుతూ, పాలసీదారుల జన్మదినాన్ని ఈ విధంగా సామూహిక సేవా కార్యక్రమంగా నిర్వహించడం చరిత్రలో అరుదైన ఘటనగా పేర్కొంటూ, కౌటికె విఠల్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిర్నా సురేష్, అడ్వకేట్ రవి గుప్తా, కౌటికె కావ్య, కౌటికె ఆదిత్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# టీటీడీకి నెయ్యి సరఫరా ఆరోపణలు పచ్చి అబద్ధం

**- చట్టపరమైన చర్యలకు వెనకాడబోం**

**- హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జే సాంబమూర్తి**

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) నెయ్యి సరఫరా చేసినట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, సాక్షి మీడియా చేస్తున్న ఆరోపణలు పచ్చి అబద్ధమని హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జే సాంబమూర్తి తెలిపారు. ఇందాపూర్ డెయిరీతో తమకు ఎటువంటి సంస్థాగత సంబంధం లేదని, కేవలం కొన్ని పాల ఉత్పత్తుల కొనుగోలుకు మాత్రమే ఒప్పందం ఉందన్నారు. కంపెనీ ప్రతిష్టను దెబ్బతీస్తూ మా వ్యాపారానికి, రైతులకు, వినియోగదారులకు నష్టం కలిగిస్తున్న ప్రతి వ్యక్తి, సంస్థపై పరువు నష్టం దావా వేస్తామన్నారు. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశంపై కావాలని రాజకీయ ప్రేరేపిత అబద్ధాలు ప్రచారం చేస్తున్న వారిపై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. ఈ నిరాధార, పరువు నష్టం కలిగించే ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ సాక్షి మీడియా ద్వారా ఈ అసత్య కథనాలను ప్రచారం చేస్తోందని పేర్కొన్నారు. వీటిని కొందరు రాజకీయ నాయకులు, రాజకీయ ప్రేరేపిత సోషల్ మీడియా కార్యకర్తలు సర్క్యులేట్ చేస్తున్నారన్నారు. బీ కరుణాకర్ రెడ్డి, సాక్షి మీడియా గ్రూప్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజకీయ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు ప్రచారం చేస్తున్న ఆరోపణలు ముమ్మాటికీ అబద్ధమన్నారు. 2014-2019 మధ్య కాలంలో హెరిటేజ్ ఫుడ్స్ టీటీడీకి నెయ్యి సరఫరా చేసిందని చెప్పడం పూర్తిగా పరువు నష్టం కలిగించేలా ఉందన్నారు. ఇది కేవలం రాజకీయ ప్రేరేపితమైనదన్నారు. టీటీడీకి ఎప్పుడైనా నెయ్యి సరఫరా చేసిన ఏ కంపెనీనైనా హెరిటేజ్ ఫుడ్స్‌తో ముడిపెట్టాలని ఈ అబద్ధాలకోరులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. టీటీడీకి సరఫరా చేసిన నెయ్యితో హెరిటేజ్ ఫుడ్స్‌కు ఎటువంటి సంబంధం లేదన్నారు. అత్యంత సున్నితమైన మతపరమైన అంశంపై భక్తులను తప్పుదోవ పట్టించేలా, కావాలని తప్పుడు సంబంధాలను సృష్టించి చేస్తున్న ఈ ప్రయత్నం పరువు నష్టం కలిగించే చర్యగా పరిగణించబడుతుందని పేర్కొన్నారు.

# క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ ఆధ్వర్యంలో ప్రేమా విందు కార్యక్రమం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం డివిజన్ పరిధిలోని కసిష్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేతృత్వంలో క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా ప్రేమావిందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. లింగోజిగూడ పాస్టర్స్ ప్రెసిడెంట్ బ్రదర్ ఆనంద్ మేడి నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్లం ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వ ఇంచార్జ్ ఎస్ ఎల్ ఓ సి, లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు , మైనార్టీ లీడర్ కాజా మొయినుద్దీన్ , యునైటెడ్ జాక్ ప్రెసిడెంట్ బెజవాడ రవికుమార్ , నల్లిమిల్లి మోజస్ క్రిస్టియన్ లీడర్, యూత్ లీడర్ బాలసుందర్రావు పాల్గొన్నారు, మరియు పాస్టర్లు ఏవి ప్రసాద్ సి సి ఓ సి ప్రెసిడెంట్ ఏసు పాదం జనరల్ సెక్రెటరీ మాలిక్ రావు చిగామణి వైద్య విల్సన్ జాన్ విక్టర్ రక్షణరావు జాన్ రమేష్ సిస్టర్ దైవ కృప మరియు ఎల్బీనగర్ కాన్స్టెన్సీ పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ దేవానంద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ యొక్క ప్రేమావిందు ప్రాధాన్యతను వివరించారు. అనంతరము ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని చేయబడుతున్న కార్యక్రమాలను క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ చైర్మన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉపాధి అవకాశాలు జరుగుతున్నాయని ఆర్థిక సహాయం యువత విద్యా విషయంలో సంఘాలకు సమాధుల తోట విషయంలో నిరుద్యోగ యువతకు వాహనాలు ఏర్పరచడం విషయంలో ప్రభుత్వం ముందుకు వస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజిక సౌభత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమము అధ్యక్షత వహించిన ఆనంద్ మేడి అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేసి కార్యక్రమానికి విచ్చేసిన అశేష క్రైస్తవ విశ్వాసులు ఆనందోత్సవాల మధ్య ముగించారు.



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం పాత మల్కాజిగిరిలోని ఆంజనేయస్వామి ఆలయాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వాసగోని శ్రీనివాస్ గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో శివలింగానికి పాలభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**-మల్కాజిగిరి, మేజర్ న్యూస్**

# అడ్డగుట్టను ఊపిరాడనీయని హాస్టల్ పొగ ముసురు



- ప్రజల ఆరోగ్యంపై ఎర్రజెండా అధికారుల మౌనం వివాదాస్పదం
- ఊపిరాడని కాలనీ వంటగది పొగతో ప్రజల విలవిల
- రెసిడెన్షియల్ ఏరియాలో పొగ హవా అధికారులు ఎక్కడ?
- కిటికీలు మూసుకున్న అడ్డగుట్ట కారణం హాస్టల్ వంటగది
- అక్రమ హాస్టల్ హవా ప్రజల ఊపిరిపై ముప్పు
- పొగతో నిండిన వీధులు అధికారుల మౌనం వివాదాస్పదం
- వంటగది పొగ కాటుకు అడ్డగుట్ట తల్లడిల్లింది
- ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో హాస్టల్ నిర్లక్ష్యం హద్దుమీరింది

కూకట్ పల్లి మేజర్ న్యూస్: హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట సొసైటీ కాలనీ ప్రస్తుతం హాస్టల్ వంటగది నుంచి ఎగిసిపడుతున్న పొగతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. రెసిడెన్షియల్ ఏరియాలో నడుస్తున్న ప్రైవేట్ హాస్టల్ వంటగది నుంచి రోజంతా కమ్ముకొస్తున్న దట్టమైన పొగ సమీప భవనాల్లోకి చొచ్చుకుపోతుండగా, కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
"ఇంట్లో ఉండలేం కిటికీలు తెరవలేం శ్వాస తీసుకోవడమే కష్టంగా మారింది," అంటూ బాధిత కుటుంబాలు వాపోతున్నాయి. చిన్నారులు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. కాలుష్యంతో కాలనీ జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయని ఆరోపిస్తున్నారు.
స్థానికుల ఆరోపణల ప్రకారం, హాస్టల్ వంటగదిలో సరైన చిమ్నీలు (ఎగ్జాస్ట్ వ్యవస్థ) లేకపోవడం లేదా అవి పనికిరాని స్థితిలో ఉండడం వల్లే పరిస్థితి ఇంత తీవ్రంగా మారింది. కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండానే వంట కార్యకలాపాలు కొనసాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.
నివాస ప్రాంతాల్లో తగిన అనుమతులు లేకుండా హాస్టళ్లు నడపడం నిబంధనలకు విరుద్ధమని తెలిసినా, సంబంధిత శాఖలు చూస్తూ ఊరుకుంటున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి () మార్గదర్శకాలు అమల్లో ఉన్నప్పటికీ, అధిక పొగ వెలువడుతున్న ఈ వ్యవహారంపై ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం ప్రశ్నార్థకంగా మారింది.
ఇక వంటగదిలో పరిశుభ్రత లోపాలు, సురక్షిత చర్యల కొరత ఉన్నాయనే ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. నిపుణుల హెచ్చరిక ప్రకారం, ఇలాంటి పరిస్థితులు ఫుడ్ సేఫ్టీ నిబంధనల ఉల్లంఘనకే కాకుండా అగ్ని ప్రమాదాల ముప్పుకూ దారితీసే అవకాశం ఉంది.
"ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదు. ప్రమాదం జరిగితేనే కదా అధికారులు కదిలేది?" అంటూ కాలనీవాసులు నిలదీస్తున్నారు. వెంటనే సంయుక్త తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న హాస్టల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## "క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం కలిగిస్తాయి"

***మొదటిపేజీ తరువాయి...*** టోర్నమెంట్ నిర్వాహకుడు, బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, టోర్నమెంట్‌లో 10 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈరోజు లీగ్ మ్యాచ్‌లు, రేపు సెమీఫైనల్ మరియు ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పోటీలో పాల్గొనే జట్లలో బోయినపల్లి బ్లాస్టర్స్, బాలానగర్ వారియర్స్, ఫతేనగర్ ఫైటర్స్, మూసపేట టైటాన్స్, అల్లాపూర్ అవెంజర్స్, బాలాజీనగర్ చాలెంజర్స్, కేపీహెచ్‌బీ సూపర్ 11, బేగంపేట స్ట్రైకర్స్, కూకట్పల్లి కింగ్స్, బీఆర్ఎస్ యూత్ విక్టరీ 11 జట్లు ఉన్నాయి. కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్ రావు, పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, పగుడాల బాబురావు, ముద్దం నరసింహ యాదవ్, మాధవరం రంగారావు, జూపల్లి సత్యనారాయణ, మహేశ్వరి శ్రీహరి, సభిహ గౌసిద్దిన్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరయ్యారు.

## కుష్ఠు వ్యాధి నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

***మొదటిపేజీ తరువాయి...***
జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రసంగిస్తూ జిల్లాలో ప్రజా ఆరోగ్య కార్యక్రమాలు,స్క్రీనింగ్ కార్యక్రమాలు, ఫీల్డ్ స్థాయి సిబ్బందికి మెరుగైన శిక్షణ అందించడం జరిగిందని,జిల్లాలో అమలు అవుతున్న కార్యక్రమాల వివరాలను సమగ్రంగా వివరించారు. వేగవంతంగా కేసుల గుర్తింపు, తక్షణ చికిత్స అందించడం, వ్యాధి వ్యాప్తి నివారణకు అవగాహన కల్పిస్తూ మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడి కేంద్రాలు, శిశు సంరక్షణ సంస్థలు, ఆరోగ్య శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతంచేసి,అనుమానిత కేసులను త్వరగా గుర్తించి రెఫరల్ వ్యవస్థను సమర్థంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమీక్షాలో భాగంగా 2023-2027 జాతీయ వ్యూహాత్మక ప్రణాళిక,రోడ్ మ్యాప్,నేషనల్ లెప్రసీ ఎలిమినేషన్ ప్రొగ్రామ్ అమలు స్థిని పరిశీలించారు. వ్యాధి వ్యాప్తి నిరోధం, ఆరోగ్య సేవలద్వారా పర్యవేక్షణపై ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం క్షయ వ్యాధితో బాధపడుతున్న బాలలకు పోషక ఆహారకిట్లను జిల్లా కలెక్టర్‌తోకల్సి ఆయన అందజేశారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. వెంకటాచారి,డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటి, జిల్లా అదనపు అధికారి డా. సరస్వతి, దివ్యాంగుల సంక్షేమ సహాయ సంచాలకులు రాజేందర్, జిల్లా శిశు సంక్షేమ అధికారి అక్కేశ్వర్‌రావు, జిల్లా ఉపాధి అధికారి వందన, ప్రాజెక్టు అధికారి ఆశోక్ చక్రవర్తి, జిల్లా టి.బి. నియంత్రణ అధికారి చల్లాదేవి, జిల్లా సంక్షేమ అధికారులు ప్రవీణ్‌కుమార్,జి. ఆశన్న, కోటాజీ,ఇలియాస్ అహ్మద్‌తోపాటు పలువురు వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కార్వాన్ ఆర్య సమాజ్‌లోని శ్రీసపరివార ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయంలో

# ఘనంగా మహా శివరాత్రి పండుగ వేడుకలు....





అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని కార్వాన్ ఆర్య సమాజ్‌లోని శ్రీసపరివార ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయంలో శ్రీ విశ్వాంజనేయ భక్త సమాజం, కార్వాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహా శివరాత్రి పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శత్రుఘన్ ప్రసాద్ గౌతం ఆధ్వర్యంలో ఆదివారం అర్ధరాత్రి స్వామివారికి ప్రత్యేకంగా రుద్రాభిషేకం కార్యక్రమాలు జరిగింది. సోమవారం తెల్లవారు జామున ప్రత్యేక హారతి అనంతరం అనంతరం భక్తులకు ఆలయ పూజారి,నిర్వాహకులు తీర్థ,ప్రసాదాలను అందజేశారు. ప్రారంభంలో ఆలయ ప్రాంగణంలో శ్రీవిశ్వాంజనేయ భక్త సమాజం తరపున నిర్వహించిన భజన కార్యక్రమం "నభూతో నభవిష్యత్" అనే చందంగా జరిగింది. భజన కళాకారుడు లక్ష్మణ్ తోపాటు మరికొందరు పాడిన భక్తిగీతాలు భక్తులను పూర్తిగా భక్తితన్మయత్వంలో ముంచేసింది. అదేవిధంగా హన్మకొండ నుంచి వచ్చిన మరో భజన వాయిద్యాల నిపుణులు కూడ భక్తి పాటలకు తమవంతు సంగీత వాయిద్యాలు వాయించి, భక్తులందరిని భక్తిభావంలో మునిగిపోయేవిధంగా ఎంతో సహకరించారు. పాశ్చాత్య నాగరికత శృతిమించిన తరుణంలో అర్ధరాత్రివరకు స్థానికులు,మహిళలు ఎంతో శ్రద్ధ భక్తిభావంతో భజన కార్యక్రమాన్ని ఎంతో భక్తిభావంతో తిలకించి, భక్తితన్మయత్వంలో మునిగిపోయారు. ఆలయ ప్రాంగణం భక్తి పాటలతో దద్దరిల్లిపోయింది.

# జనవాసాల మధ్య ప్లాస్టిక్ గోదాం

***మొదటిపేజీ తరువాయి...*** సాగర్ కాంప్లెక్స్ ఫేస్ –లోని బ్లాక్ 1,2లో రోడ్‌లలో ఉన్న ప్లాస్టిక్ గోదాం కు రోజు భారీ వాహనాలురావడం అక్కడ ప్లాస్టిక్ సామానును లోడింగ్ అన్ లోడింగ్ చేసుకోవడం జరుగుతుందని దీని కోసం రోడ్డులోనే భారీ వాహనాలు నిలుపదల చేయడం తో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీ వాసులు ఆరోపించారు. గోదాంలో విచ్చల విడిగా ప్లాస్టిక్ వ్యర్దాలు, వస్తువులు వేయడం ద్వారా ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం జరిగితే ఎలా అని వారు వాపోయారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో వేసవి కాలంలో అగ్రి ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని వాటిని దృష్టిలో ఉంచుకొని కాలనీ మధ్యలో ఉన్న ప్లాస్టిక్ గోదాంను ఇక్కడి నుండి తొలగించాలని కాలనీ వాసులు కోరారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని సోమవారం కాలనీ వాసులు సాగర్ కాంప్లెక్స్ మాజీ అధ్యక్షుడు కౌలె జగన్నాదంను కలిసి విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా జగన్నాదం కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందిగా మారిన ప్లాస్టిక్ గోదాంను తొలగించాలని కాలనీ వాసులు కోరినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమని ఈ విషయంపై సర్కిల్ డిప్యూటీ కమీషనర్ చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కాలనీ వాసులతో కలిసి జిహెచ్ఎంసి కమీషనర్‌ను కలిసి సమస్యను వివరిస్తు వినతి పత్రం అందజేస్తామని కాలనీ వాసుల తరపున జగన్నాదం తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPLE JUNIOR CIVIL JUDGE- CUM- XIV ADDLJUDICIAL MAGISTRATE, RANGA REDDY DISTRICT**
**AT: HAYATHNAGAR**
O.S. NO. 38 OF 2026
Between:
1. 1SmtTehera Begum W/o.Late, Mohammad Sulthan Sharfuddin Ahmed, Aged about :71 years, Occ: House wife,R/o.H.No.C-671, NGOS Colony, Vanasthalipuram,Hayathnagar, K.vRanga Reddy District. And others. ...Plaintiffs
AND
1. SmtAdiPrema W/o Adi Naraya, Aged about:75, Occ: House Wife, R/o 6-3-2176, Vanasthalipuram, hayathnagar, K.vRanga Reddy Dist.
2. All concerned
NOTICE
That the above-named plaintiffs filed the above suit for Declaration to declare them as legal heirs of deceased LATE MOHAMMAD SULTAN SHARFUDDIN AHMED S/O RUHULLAH, who died intestate on 15-12-2018, by leaving behind the plaintiffs as his legal heirs the above suit is pending before the Hon'ble PRINCIPLE JUNIOR CIVIL JUDGE-CUM XIV ADDITIONAL JUDICIAL MAGISTRATE, Ranga Reddy District At: HAYATHNAGAR and the above suit is posted on 02-03-2026 for any objections. If any person/s is/are having any objections he/she may appear before the Hon'ble Court on 02-03-2026. At 10.30 A.M., either in person or through an advocate, failing which the matter will be decided as per Law in your absence.
(BY ORDER OF THE COURT)
**JUPALLY ANITHA**
ADVOCATE
H. No. 4-45, Kuntloor,
Abdullapurmet Mandal, R.R. Dist.

**IN THE COURT OF THE HONORABLE 1ST ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: AT :: MEDCHAL & MALKAJGIRI DISTRICT**
**I.A. No. 1070 of 2023**
**In**
**O.S. No. 1770 of 2022**
**Between :**
Sri P. Vittal Reddy
**...Plaintiff**
**And**
P. Madhusudhan Reddy and others
**... Defendants**
**To**
4) The Gram Panchayat, Rep. by its Panchayat Secretary, Pratap Singaram Gram Panchayat, Pratap Singaram, Ghatkesar Mandal, Medchal District Telangana 500088
5) The Divisional Engineer, TSSPDCL Peerzadiguda Section,Electricity Board Near Plot No. 111/PART, Sri Sai Nagar, Opp: Global School, Rd. No. 2, Peerzadiguda,Telangana 500098.
9) Smt. Pochampally Nirmala W/o. late P. Vasudev Reddy Aged about 58 years, occ: House wife, R/o. 3-10-20/73/A, R.T.C. Colony, Ramanthapur, Uppal Mandal – 500 013.
10) Sri Pochampally Srinivas Reddy S/o. late P. Vasudev Reddy Aged about 39 years, occ: Business, R/o. 3-10-20/73/A, R.T.C. Colony, Ramanthapur, Uppal Mandal – 500 013.
16) Sri Munagala Sai Kiran, S/o. Sri Munagala Venu, aged about 28 years, occ : Business, R/o. Plot No. 101/A, Barthan Compound, Back Side Swapnalok Complex, Kalasiguda, Secunderabad – 500 003.
18) Sri Cheeti Satish Kumar, S/o. Ch. Kistaiah, aged about 37 years, occ : Business, R/o.H.No. 8-7-93/G/48 West, Plot No.48, Gokul Enclave, Phase – 2, Hastinapuram North, R.R. Dist – 500 079.
19) Sri Maram Reddy Janardhan Reddy S/o. late M. Yallamanda, aged about 42 years, occ : Business, R/o. H.No.2-4-118, Swaroop Nagar, Uppal V & M.
27) Sri Vuppala Yadagiri S/o. V. Ramulu aged about 56 years, occ : Business, R/o.H.No.3-13-110/13/1, East Srinivasapuram Colony, Ramanthapur, Hyderabad – 500 013.
Please take notice that the plaintiff filed the above suit against you and others for partition of suit properties which is posted on 26-02-2026 for your appearance either in person or through your counsel at 10.30 AM otherwise the matter will be decided in your absence.
**// BY ORDER OF THE COURT//**
**(P. SRINIVAS KUMAR)**
Counsel for Plaintiffs.
**9849805264**

సూర్య
www.suryaa.com
మంగళవారం
17 ఫిబ్రవరి 2026

# అయినాల వినయ్ పటేల్ మిత్ర మండలి వారిచే ప్రసాద వితరణ

▶▶ శివాలయాలలో వినయ్ పటేల్ ప్రత్యేక పూజలు

▶▶ పరమేశ్వరుని ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలి : వినయ్ పటేల్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమహా శివ రాత్రి పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర నాయకుడు ఐనాల వినయ్ పటేల్ ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర డివిజన్ పరిధిలోని పలు శివాలయాల్లో జరిగిన ఉత్సవాలలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. డివిజన్ పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్ శివాలయం, సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ మార్కండేయ శివాలయం, సాయిరాం కాలనీలోని సోమనాథ క్షేత్రంలలో జరిగిన ఉత్సవాలలో వినయ్ పటేల్ పాల్గొన్నారు. ఉత్సవాలలో భాగంగా అయినాల వినయ్ పటేల్ మిత్ర మండలి వారు భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.



# ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ దోహదం

## డిఎస్ఆర్ లైఫ్ సైన్సెస్ చైర్మన్ డి. సుదర్శన్ రెడ్డి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 16 : ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ దోహదపడుతుందని డిఎస్ ఆర్ లైఫ్ సైన్సెస్ చైర్మన్ డి. సుదర్శన్ రెడ్డి అన్నారు. యూనిక్ టైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్టుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్షల్ ఆర్ట్స్ శారీరక దృఢత్వానికే కాకుండా, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసానికి ఎంతో తోడ్పడతాయని ఆయన పేర్కొన్నారు. క్రీడలను ప్రోత్సహించడంలో డి. సుదర్శన్ రెడ్డి ఆయన కుమారుడు తరుణ్ రెడ్డి ఎప్పుడూ ముందుంటారని సుదర్శన్ నిరంతర మద్దతు తమకు ఎంతో స్ఫూర్తినిస్తోందని అకాడమీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. మాస్టర్ మోయిన్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో మాస్టర్ ఇమ్రాన్, మాస్టర్ అమన్ శిక్షణలో విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచి ప్రశంసలు అందుకున్నారు.

# రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను కొనసాగించాలి

## ట్రేసా రాష్ట్ర అధ్యక్షులు వంగా రవీందర్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః గత వారం సిసిఎల్ఏ కార్యాలయంనుండి జారీ చేయబడిన మెమో ప్రకారం రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న టైపిస్ట్ – కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను నిలిపివేయాలంటూ ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ విభాగంలో విధులు నిర్వహిస్తున్న 632 మంది టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల,వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురిఅవుతున్నాయి. ఈ విషయంపై పెద్ద సంఖ్యలో టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు ప్రత్యేకంగా సోమవారం అబిడ్స్ సి.సి.ఎల్.ఏ. కార్యాలయంలోని ట్రేసా కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడి కార్యాలయంలో ట్రేసా రాష్ట్ర అధ్యక్షులు వంగా రవీందర్‌రెడ్డిగారిని కలిశారు. అనంతరం వంగా రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందంతోకల్సి సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిగారిని కల్సి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వంగా రవీందర్‌రెడ్డి, గత ప్రభుత్వాలచే నియమించబడిన టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు ఏంతో కాలంగా రెవెన్యూ విభాగంలో నిరంతరాయంగా సేవలు అందిస్తూ శాఖ పరిపాలనలో కీలక పాత్రను పోషిస్తున్నారని ఆయన రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికే వీరిలో చాలా మంది వయో పరిమితి దాటిపోయినందున ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకుకూడా వారు తగిన అర్హతను కోల్పోయిన పరిస్థితి నెలకుందని ఆయన వివరించారు. ప్రస్తుతం రెవెన్యూ శాఖలో 473 మంది జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, సుమారు 4వేల మందివరకు జి.పి.ఓ.పోస్టులు ఖాళీగాఉన్న నేపథ్యంలో, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు,భూ పరిపాలన కార్యక్రమాల అమలులో టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలు అత్యంత అవసరమని ఆయన రాష్ట్ర మంత్రివర్యులకు వివరించారు.ఈ మధ్య వీరిపై మీడియాపై వచ్చిన కథనాలు పూర్తిగా నిరాధారమైనవని,వీరికి వివాదాలకు ఏమాత్రం సంబంధంలేదని,ఇతర శాఖలైన ఐకెపి,పంచాయతీరాజ్ శాఖల్లో వేలాది మంది కాంట్రాక్ట్ సిబ్బందిని రెగ్యూలరైజ్ చేసిన సందర్భాన్ని గుర్తుచేస్తూ, టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లకుకూడా తగిన న్యాయం చేయాలని ట్రేసా నాయకత్వం కోరుతున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 632 మంది సిబ్బంది ,వారి కుటుంబాల సామాజీక భద్రత,ఆర్థిక స్థిరత్వం,జీవనోపాధి పూర్తిగా ఉద్యోగంపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో,వారి సేవలను నిలిపివేయడంవల్ల తీవ్రమైన ఆర్థిక,సామాజీక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ విషయంపై వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా నివేదికను తెప్పించుకుని,సమస్యను సానుకూలంగా పరిష్కరించేదిశగా తగిన చర్యలు తీసుకుంటామని తగిన హామీ ఇచ్చినట్లు ట్రేసా రాష్ట్ర అధ్యక్షులు వంగా రవీందర్‌రెడ్డి తెలిపారు.

# ప్రేమలహరి నవల ఆవిష్కరణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 16 : తెలుగు సాహిత్యములోని అన్ని ప్రక్రియల్లోకెల్లా నవల ప్రక్రియ అనేది ఇటీవల కాలంలో బాగా తగ్గిందని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. ప్రముఖ రచయిత డాక్టర్ రామకృష్ణ సూర రచించిన ప్రేమలహరి (కొండంత ప్రేమ –కూసింత పగ) అనే నవల ఆవిష్కరణ సభ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలోని సమావేశమందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిత్యానందరావు పాల్గొని నవల సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామకృష్ణ రచించిన ప్రేమలహరి నవల ఒక గొప్ప మానవతా నవలగా వెలుగొందుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. రామకృష్ణ సూర ఈ నవల ఒక సినిమానుగా తీసి తెరకు ఎక్కించేంత సామర్థ్యం ఉన్న నవల అని అన్నారు. భారత ప్రభుత్వంలో ఓ పక్క బాధ్యతగల ఉన్నత ఉద్యోగ స్థానంలో తన విధులు నిర్వహిస్తూనే, మరోపక్క సాహిత్యంపైన తనకున్న అభిరుచితో రచయిత రామకృష్ణ తనకు వీలు చిక్కినప్పుడల్లా రచన వ్యాసంగంలో నిమగ్నమైపోయారని పేర్కొన్నారు. ప్రేమలహరి నవలను తీసుకురావడం సాహితీవేత్తలు అందరూ హర్షించదగిన విషయమన్నారు . కార్యక్రమానికి సభాధ్యక్షులు ఏపీ అశోక్ కుమార్ మాట్లాడుతూ. నవల రాయాలంటే ఎవరికైనా చాలా కష్టమైన పని అని రాసిన రచనలు పాఠకులను ఆకట్టుకునే విధంగా రాయాలన్నారు . నవల రాయడానికి ఎంతో అధ్యయనం చేయాల్సి ఉంటుందన్నారు.కార్యక్రమంలో పూర్వ డైరెక్టర్లు త్యాగరాజని , డాక్టర్ పివి సుబ్బారెడ్డి, బలరాంరెడ్డి, వి. నాగలక్ష్మి, మదన్మోహన్ మేడ తదితరులు పాల్గొన్నారు. విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ బండి సాయన్న
సభకు సమన్వయకర్తగా వ్యవహరించారు.

# పరమశివుని కృప ప్రజలందరిపై ఉండాలి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారని, ఆ పరమశివుని కృప ప్రజలందరిపై ఉండాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం శ్రీశ్రీశ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత విశ్వేశ్వర సుబ్రమణ్యేశ్వర స్వామి వార్ల దేవస్థానము, 191 ఎన్టీఆర్ నగర్ కాలనీలో శివాలయంలో మహాశివరాత్రి పర్వదినమున సందర్భంగా అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఆలయాన్ని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ శివయ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





ఛత్రపతి శివాజీ రెజ్లింగ్ టోర్నమెంట్‌లో పాల్గొనే వారి పేర్ల నమోదు కార్యక్రమంలో పాల్గొన్న గుడిమల్కాపూర్ డివిజన్ బి.జె.పి. నేత దేవర వంశీ

# బృందావన్ కాలనీలో పెండింగ్ సేవరేజ్ పనుల పరిశీలన



హైదర్‌నగర్ మేజర్ న్యూస్: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో పెండింగ్‌లో ఉన్న సేవరేజ్ పైప్‌లైన్ పనులు, అలాగే చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలను తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా జలమండలి సిబ్బంది, జిహెచ్ఎంసి వీధి దీపాల విభాగం సిబ్బంది, కాలనీ వాసులతో కలిసి ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ, కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు జలమండలి అధికారులతో పర్యటించినట్లు తెలిపారు. పాత సేవరేజ్ లైన్ను మార్చి నూతన లైన్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరినట్లు పేర్కొన్నారు. సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపించి, పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు.ఁడివిజన్‌లో ప్రజల నుండి వచ్చిన వినతులు, తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణనలోకి తీసుకుని ప్రత్యేక చొరవతో అత్యవసర ప్రాంతాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. "ఏ చిన్న సమస్య అయినా నా దృష్టికి వస్తే తప్పకుండా పరిష్కరిస్తాను. కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ సమస్యరహిత, ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం," అని నార్నె శ్రీనివాసరావు వెల్లడించారు. ప్రజలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. హైదర్‌నగర్ డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రగామి డివిజన్‌గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జలమండలి సూపర్వైజర్ నరేంద్ర, వారి సిబ్బంది, వీధి దీపాల ఇంచార్జి సుధాకర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీ సర్కిల్‌లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు.. ఉప కమిషనర్ చాముండేశ్వరి

కూకట్ పల్లి మేజర్ న్యూస్,పారిశుధ్య పరిరక్షణలో ప్రజలు సహకరించాలని ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి కోరారు. ఎల్లమ్మబండ ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. డివైడర్ల వెంట చెత్త వేస్తున్న వ్యక్తులను గుర్తించేందుకు మరియు చెత్త వేయబడుతున్న పాయింట్లను తగ్గించేందుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో గతంలో చెత్త వేయబడిన ప్రదేశాన్ని శుభ్రం చేయడానికి ముందు మరియు తరువాత డివైడర్ ప్రాంతాన్ని గ్రీన్ మ్యాట్‌తో కప్పి ఫోటోలు నమోదు చేశారు. అదేవిధంగా వెంకటేశ్వర నగర్ కాలనీలోని దీనబందు కాలనీలో రోడ్డు పక్కన పేరుకుపోయిన వారసత్వ వ్యర్థాల (లెగసీ వ్యర్థాలు) తొలగింపు కార్యక్రమాన్ని ఉప కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉదయం పారిశుధ్య సిబ్బంది,



సంబంధిత ఎస్ఎఫ్ఎ, డిఈ, ఎస్ డబ్ల్యూ ఎం పాల్గొన్నారు.

# టిల్మీ జింజెల్లీ ఆయిల్ హైదరాబాద్‌లో ప్రారంభం

## బ్లింకిట్‌లో ఇప్పుడు అందుబాటులో ఆఫ్‌లైన్ డిస్ట్రిబ్యూషన్ భాగస్వాములకు ఆహ్వానం




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: 30 సంవత్సరాల కు పైగా అనుభవం కలిగిన ప్రీమియం సీడ్ ఆయిల్ తయారీ సంస్థ రీకాన్ ఆయిల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ మార్కెట్‌లో టిల్మీ జింజెల్లీ ఆయిల్‌ను ప్రారంభించింది. ఈ ఉత్పత్తి ఇప్పుడు క్విక్-కామర్స్ ప్లాట్‌ఫామ్ బెంకిట్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంది. ఈ ప్రారంభంతో హైదరాబాద్ వినియోగదారులు నిమిషాల్లోనే నాణ్యమైన జింజెల్లీ నూనెను సులభంగా పొందగలుగుతున్నారు. టిల్మీ జింజెల్లీ ఆయిల్ ఎంపిక చేసిన అత్యుత్తమ విత్తనాలతో తయారుచేయబడుతూ, పోషకాలు సహజ రుచిని నిలుపుకునే విధంగా ప్రాసెస్ చేయబడుతుంది. ఈ నూనె సమతుల్య నిష్పత్తిని కలిగి ఉండటంతో పాటు యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరంలో సాధారణ కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడంలో సహాయపడుతుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. దక్షిణ భారత సంప్రదాయ వంటకాలకు ఇది అనువైన వంట నూనెగా నిలుస్తోంది.బ్లింకిట్‌లో లభ్యతతో పాటు, టిల్మీ జింజెల్లీ ఆయిల్‌కు ఆఫ్‌లైన్ డిస్ట్రిబ్యూషన్ కోసం వ్యాపార భాగస్వాములను కూడా సంస్థ ఆహ్వానిస్తోంది. ఈ ఉత్పత్తి 450 మిల్లీ లీటర్లు మరియు 900 మిల్లీ లీటర్ల ప్యాక్‌లలో అందుబాటులో ఉంది. రీకాన్ ఆయిల్ ఇప్పటికే టిల్సోనా గోల్డ్, తిలయ (హల్ద్ జింజెల్లీ ఆయిల్ పప్పునూనె) వంటి ఉత్పత్తులతో వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించిందని సంస్థ అధికారులు తెలిపారు. వాణిజ్య విచారణల కోసం +91 83698 59016 నంబర్‌లో శ్రీ రాకేష్ సుర్వే లేదా మిస్టర్ రోనాల్డ్ కోలిని సంప్రదించవచ్చు

# అద్భుత రక్షణ బంధ పునర్నిర్మాణ మృదులకర ద్రావణం ఆవిష్కరణ




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ జుట్టు సంరక్షణ సంస్థ పాంటీన్ తన కొత్త అద్భుత రక్షణ బంధ పునర్నిర్మాణ మృదులకర ద్రావణాన్ని దేశవ్యాప్తంగా పరిచయం చేసింది. తరచూ అలంకరణలు, వేడి పరికరాల వినియోగం మరియు కాలుష్య ప్రభావం వల్ల జుట్టులో ఏర్పడే కనిపించే నష్టాన్ని తగ్గించేందుకు ఈ సూత్రం రూపొందించబడింది. మూడు సంవత్సరాల వరకు సంభవించిన నష్టాన్ని పునరుద్ధరించడంలో ఇది సహాయపడుతుందని సంస్థ వెల్లడించింది. ఆధునిక పోషక ముత్యాల సాంకేతికతతో ఈ ఉత్పత్తి జుట్టును లోపలి నుంచి సంరక్షిస్తుంది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటి జాన్వీ కపూర్ పాల్గొని ఉత్పత్తిని పరిచయం చేశారు. తెరపై విభిన్న పాత్రలను పోషించేటప్పుడు జుట్టు శైలి ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. కొత్త మృదులకర ద్రావణం వలన జుట్టు నష్టం గురించి ఆందోళన లేకుండా స్వేచ్ఛగా శైలులను మార్చుకునే అవకాశం లభిస్తుందని ఆమె తెలిపారు. లోపలి నుంచి బంధాలను పునర్నిర్మించి జుట్టును మృదువుగా, పోషకంగా, దృఢంగా ఉంచడమే దీని ప్రత్యేకత అని ఆమె చెప్పారు.ఈ సందర్భంగా సంస్థ సౌందర్య విభాగ ప్రధాన అధికారి విక్రమ్జీత్ సింగ్ మాట్లాడుతూ, నేటి వినియోగదారులు జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే విభిన్న అలంకరణలను చేయాలనుకుంటున్నారని తెలిపారు. పరమాణు స్థాయిలో పనిచేసే సూత్రంతో పేరుకుపోయిన నష్టాన్ని తగ్గించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. విజ్ఞాన శాస్త్రంపై ఆధారపడిన ఈ ఆవిష్కరణ జుట్టు సంరక్షణ రంగంలో కొత్త దిశను నిర్దేశిస్తుందని ఆయన అన్నారు. అద్భుత రక్షణ బంధ పునర్నిర్మాణ మృదులకర ద్రావణంలో యాంటీ ఆక్సీకరణ పదార్థాలు, ప్రత్యేక హక్కు పొందిన సాంకేతికత మరియు అయిదువేల కరిగే పోషక ముత్యాలు ఉన్నాయి. ఏడు సంవత్సరాల పరిశోధన ఫలితంగా రూపొందిన ఈ సూత్రం జుట్టు నిర్మాణాన్ని బలపరుస్తూ కోల్పోయిన కొవ్వు పదార్థాలను భర్తీ చేస్తుంది. విరిగిన బంధాలను పునర్నిర్మించి జుట్టును మరింత మృదువుగా, పోషకంతో నిండి, దృఢంగా మార్చుతుందని సంస్థ పేర్కొంది.

# పద్య నాటకం!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మన్యం కొండ శ్రీ లక్ష్మి వెంజటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల శుభ సందర్భంగా..తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో!పాలమూరు కళా విపంచి వారి. మన్యంకొండ హనుమద్దాసు పౌరాణిక చారిత్రక పద్యనాటకం భక్తుల కరతాళ ధ్వనులతో, అర్చక స్వముల మరియు దేవాలయ చైర్మన్ అళ హరి మధుసూదన్ దివ్య ఆశీస్సుల తో, వెంకటేశ్వరునిగా పురుషత్తమ్మచారి పద్మావతిగా సురభి ప్రియాంక, హనునదాసుగా గుంపుల సుదర్శన్, కేశవదాసుగా, తోట సత్యనారాయణ, వెంకయ్యగా, నారాయణ స్వామి, తమ తమ గానామృతంతో అద్భుతంగా నటించారు!భక్తులంతా ఆద్యంతం నాటకాన్ని పూర్తిగా తిలకించి కలకారులందరిని ఘనంగా సన్మానించారు!

## ఇంటర్ విద్యార్థుల పరీక్ష ఫీజులకు అవకాశం కల్పించాలి: ఏఐవైఎఫ్




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇంటర్మీడియట్ విద్యార్థుల పరీక్ష ఫీజుల చెల్లింపుకు మరో అవకాశం కల్పించాలని, ఆన్లైన్ రిజిస్ట్రేషన్, ఎన్రోల్మెంట్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయని ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలపై భారీ పెనాల్టీలు విధించాలని ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం నాంపల్లిలోని రాష్ట్ర ఇంటర్ మీడియాట్ కార్యాలయంలో పరీక్ష విభాగ జాయింట్ కార్యదర్శి డి. మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల నిర్లక్ష్యం కారణంగా 300 మందికి పైగా ఇంటర్ విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. ఈ నెల 25 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నప్పటికీ, ఇప్పటివరకు పలువురు విద్యార్థులకు హాల్ టికెట్లు అందలేదని, దీనివల్ల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. కాలేజీల తప్పులకు విద్యార్థులను బలి చేయడం సరికాదని, బాధ్యులైన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, హాల్ టికెట్లు రాని విద్యార్థులకు ప్రత్యేక అవకాశం కల్పించి పరీక్షలు రాసేలా చూడాలని కోరింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర సమితి సభ్యుడు షేక్ మహమూద్ పాల్గొన్నారు

## బీజేపీదే విజయం! : గీతా మూర్తి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బీజేపీ కరీంనగర్ మేయర్ పీఠం ను దక్కించుకుంది. ఈ రోజు జరిగిన మున్సిపల్ సమావేశం లో బీజేపీ కరీంనగర్ పట్టణ మేయర్ గా కొలగాని శ్రీనివాస్, ఉప మేయర్ గా సునీల్ రావు ఎన్నుకోబడ్డారు. కాంగ్రెస్, బీ ఆర్ ఎస్, ఎం ఐ ఎమ్, కలిసి ఎంత నాటకం చేసినా చివరికి బీజేపీ నెగ్గింది అని ఆ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి పేర్కొన్నారు. గత రెండు రోజులుగా ఈ మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి బీజేపీ పీఠాన్ని అడ్డుకొనే ప్రయత్నం చేసింది అని, కానీ ధర్మం మా వైపే ఉంది కాబట్టి బీజేపీ గెలిచింది అని ఆమె అన్నారు. 2005 లో బండి సంజయ్ కుమార్ మొదటి సారి కరీంనగర్ లో కార్పొరేటర్ అయిన తర్వాత ప్రస్తుతం మేయర్ పీఠం బీజేపీ కైవసం చేసుకోవడం గొప్ప అనుభవం అని ఆమె చెప్పారు. గత నెల రోజుల నుండి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తాను కరీంనగర్ లోనే ఉండి పార్టీ విజయానికి దోహదం అయ్యారని ఆమె ఆనందం వ్యక్త పరిచారు. ఇక పై పట్టణ అభివృద్ధి కి కృషి మేయర్, డిప్యూటీ మేయర్ లు పని చేస్తారని అన్నారు. ఎన్నికల క్యాంపెయిన్ లో హైదరాబాద్ నుండి , వేరే జిల్లాల నుండి కూడా పదుల సంఖ్య లో బీజేపీ కార్యకర్తలు పని చేశారని, వారికి, కరీంనగర్ పట్టణ ఓటర్లకు, ప్రజలకు ధన్య వాదాలు అని గీతా మూర్తి మీడియా తో మాట్లాడుతూ పేర్కొన్నారు

## సమాజహితానికి పాటుపడే ప్రతిఒక్కరికి శివానుగ్రహం సిద్ధిస్తుంది



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 16): సమాజ హితానికి పాటుపడే ప్రతి ఒక్కరికి గరుళ కంఠుడైన శివుడి అనుగ్రహం తప్పక సిద్ధిస్తుందని మాడ్గుల మండలం కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిలు అన్నారు. భక్తిభావాలు, దైవచింతనలు సమాజంలో శాంతిని పెంచేందుకు ఎంతగానో దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికత, భక్తిభావాలు అలవర్చుకోవాలని వారు కోరారు. ఈ మేరకు మహాశివరాత్రి సందర్భంగా కొల్కులపల్లి రామలింగేశ్వరస్వామి ఆలయంలో వేదపండితులైన కొల్కులపల్లి మురుకుంట్ల శ్రీనివాసశర్మ తనయులు మురుకుంట్ల చరణ్‌శర్మ మంత్రోచ్ఛరణల మధ్య సర్పంచ్ దంపతులు భట్టు అనురాధకిషన్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం 9-45 గంటలకు శివపార్వతుల కళ్యాణోత్సవం , అర్ధరాత్రి 12గంటలకు లింగోద్భవ సమయంలో స్వామివారికి అభిషేకాలు, అర్చన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అదే విధంగా సోమవారం ఉదయం ఉజ్జాయినీ మహాంకాళీ అవతారంలో దర్శనమిచ్చిన స్వామివారికి సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిలు భస్మాభిషేకం (విభూతి), ప్రత్యేక పూజల కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ దంపతులు భక్తులనుద్దేశించి మాట్లాడుతూ కొల్కులపల్లి రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రతియేటా శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్వామివారికి ఉత్సవాలను విజయవంతం చేసిన గ్రామస్థులు, భక్తులు, నాయకులు, ప్రజాప్రతినిధులందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి పాలకవర్గసభ్యులు, గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్జెస్ కాలనీలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః జడ్జెస్ కాలనీ ఫేజ్ - 1లో కొలువైన శ్రీ భ్రమ రాంబికా మల్లి కార్జున స్వామి వారి దేవ స్థానంలో మహా శివరాత్రి ఉత్సవాలు రెండు రోజుల పాటు దేవస్థానం కమిటి, కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు భక్తులందరు స్వయంగా స్వహస్తములచే అభిషేకాలకు, స్పర్శ దర్శనానికి అవకాశం కల్పించారు. రాత్రి 8 గంటలకు శివ పార్వతుల కళ్యాన మహోత్సవం జరిపించారు. కాలనీ పురవీధుల్లో స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ దర్శనం కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవాలకు దాదాపు 4 వేల మంది భక్తులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. రెండవ రోజు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాదము కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 3 వేల మంది భక్తులు పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జడ్జెస్ కాలనీ ఫేస్ - 1 సంక్షేమ సంఘం కమిటి అధ్యక్షులు బాలగోని అంజయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి మాధవరపు బ్రహ్మయ్య, కోశాధికారి సిలివేరు గాలయ్య, ఉపాధ్యక్షులు రంగారెడ్డి, కుమారస్వామి, భాస్కర్, మహిళా సంఘం కమిటి రాజమణి, శేషభాయి, లక్ష్మిభాయి, లక్ష్మక్క తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతీ కాలనీలో పర్యటించిన రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః వనస్థలి పురం డివిజన్ పరిధిలోని పద్మావతీనగర కాలనీలో సోమవారం తాజా మాజీ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో జరిగిన అభివృద్ధి పనులు, మౌళిక సదుపాయల కల్పన వంటి అంశాలను పరిశీలించి కాలనీ వాసులతో మాట్లాడారు. కాలనీలో చిన్నచిన్న సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కాలనీ వాసులు కోరడంతో త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

## రంజింపజేసిన శ్రీకృష్ణ రాయబారం నాటక ప్రదర్శన



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 16 : శివరాత్రి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీరామకృష్ణ నాట్యమండలి సాంస్కృతిక సేవా సంస్థ 50వసంతాల వేడుకలలో భాగంగా అభయాంజనేయ స్వామి దేవాలయ వేదిక పై శ్రీకృష్ణ రాయబారం నాటకం ప్రదర్శించారు. శ్రీకృష్ణుడు బి. బాబూరావుఅర్జునుడు బి. నారాయణస్వామిదుర్యోధనుడు: పిట్లట్ల లక్ష్మీకాంత శర్మ , ధర్మరాజు జొన్నలగడ్డ జగన్మోహనరావు, భీముడు పుచ్చా సాంబశివారెడ్డి, నకులుడు దొంతి జంగయ్య గౌడ్, సహదేవుడు ఆరికట్ల వెంకటేష్, ద్రౌపది గంధం రాజేశ్వరి పాత్రధారులుగా సంగీతం డి. శ్రీనివాస్, పువ్వుల శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, డోలక్ బ్రహ్మం ఆహార్యం వెంకటస్వామి వాయిద్య సహకారాన్ని అందించారు. అనంతరం కళాకారులను కమిటీ వారు సత్కరించారు. నాటక రంగానికి పూర్వ వైభవం రావాలని వారు కోరారు.

## దేశ సంస్కృతి, సాహిత్యాన్ని కాపాడుకోవాలి

### త్రిపుర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్నాథ్ గౌడ్




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 16 : భారతదేశ సంస్కృతి, సాహిత్యం ప్రజలను ఐక్యంగా ఉంచుతుందని, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని త్రిపుర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్నాథ్ గౌడ్ అన్నారు. సృజన సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో త్రిపుర సమాచార సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రెండు రోజుల పాటు జాతీయ నృత్యోత్సవ వేడుకలు త్రిపుర రాష్ట్ర రాజధాని అగర్తల నగరంలోనీ ముక్తోదర ఆడిటోరియంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ అమర్నాథ్ గౌడ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విభిన్న రాష్ట్రాలకు చెందిన నృత్య కళాకారులును ఒకే వేదిక పై ప్రదర్శనలు ప్రదర్శించడం సాంస్కృతిక పరస్పర అవగాహనకు దోహద పడుతాయని చెప్పారు సృజన సంస్థ గత పదిహేను సంవత్సరాలుగా వివిధ రాష్ట్రాలలో జాతీయ నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తూ. నృత్య కళాకారులను ప్రోత్సహించడం అభినంద నీయమన్నారు . రెండు రోజుల నాట్య ప్రదర్శనలో తెలంగాణ రాష్ట్ర పేరిణి నృత్యంతో పాటు ఒడిశా కథాకళి, మణిపూరి దెబ్బుని, దోమిల్ జానపద నృత్యం కేరళ మోహిని అటమ్, భరత నాట్యం, కూచిపూడి, కథక్ తో పాటు ఈశాన్య రాష్ట్రాల కి చెందిన జానపద నృత్యాలు కళాకారులు ప్రదర్శించారు. త్రిపుర సమాచార సాంస్కృతిక శాఖ కార్యదర్శి ప్రదీప్ కుమార్ చక్రవర్తి కలకలను అభినందించారు . సంస్థ స్థాపకురాలు అంజనా చౌదరి జాతీయ నృత్యోత్సవ నివేదిక సమర్పించారు.

## కాంగ్రెస్ హయాంలోనే జలమండలి కార్మికులకు న్యాయం

### - జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 16 : గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పరిష్కరించలేని జలమండలి కార్మికుల సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వంలో గత రెండేళ్ల నుండి ఒక్కొక్కటిగా పరిస్కారమవుతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఇప్పటికే చాల సమస్యలు పరిస్కారమై జలమండలి కార్మికులకు న్యాయం జరిగిందని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు, జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి తెలిపారు. హైదరాబాద్, బర్కత్ పుర, ఐ.ఎన్.టి.యు.సి నగర కార్యాలయంలో సోమవారం బిఆర్‌ఎస్ అనుబంధ బి.ఆర్.టి.యు వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షులు, బీసీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇందూరి తిరుపతితో సహా పలువురు నేతలు మొగుళ్ళ రాజిరెడ్డి సమక్షంలో ఐ.ఎన్.టి.యు.సి అనుబంధ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ లో చేరారు. ఈ సందర్భంగా వారికీ ఐ.ఎన్.టి.యు.సి కండువా కప్పి మొగుళ్ళ రాజిరెడ్డి యూనియన్ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. బిఆర్‌ఎస్ అనుబంధ బి.ఆర్.టి.యు వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు డి. రాంబాబు బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జలమండలి కార్మికుల ఏ ఒక్క సమస్య పరిష్కరించకుండా మోసం చేశాడని ఆరోపించారు. గత గుర్తింపు సంఘాల ఎన్నికల్లో హామీలిచ్చి గెలిచి, కార్యరూపంలో ఏమీ చేయకుండా రాంబాబు చేతులు దులుపుకున్న తీరు, నాయకత్వం వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. జనరల్ ట్రాన్స్‌ఫర్, ఓటి కంపోజిషన్, ప్రమోషన్స్ వంటి సమస్యలను ఇప్పటికే జలమండలి యాజమాన్యంతో జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ నేతలు చేర్చించి పరిష్కరించామని తెలిపారు. జలమండలి ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇటీవలే జలమండలి ఎండి దృష్టికి తీసుకెళ్లామని, వాటిని కూడా త్వరలో పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. రాజి పడకుండా కార్మిక హక్కుల కోసం ఐ.ఎన్.టి.యు.సి నిరంతర పోరాటాలు చేస్తూ సమస్యలను పరిష్కరిస్తుందని గుర్తించి జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ లో చేరినందుకు ఇందూరి తిరుపతి తో సహా పలువురు నేతలను మొగుళ్ళ రాజిరెడ్డి అభినందించారు. ఇందూరి తిరుపతి మాట్లాడుతూ.. మొగుళ్ళ రాజిరెడ్డి ఓటి కంపోజిషన్ సమస్యపై మేనేజ్‌మెంట్‌తో నేరుగా చర్చించి, కార్మికులకు లబ్ధి చేకూరేలా నిర్ణయం తీసుకురావడం ద్వారా నిజమైన నాయకత్వం ఎలా ఉండాలో చూపించారని అన్నారు. కార్మికుల కోసం నిజంగా పోరాడేది ఒక్క తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ మాత్రమే అనే గుర్తించి మొగుళ్ళ రాజిరెడ్డి నాయకత్వంలో నడుస్తున్న యూనియన్ లో చేరమని, యూనియన్ బలోపితానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రాజ్, అసోసియేట్ అధ్యక్షులు అల్లి శ్రావణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. ఆనంద్ రెడ్డి, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కె.రాజి రెడ్డి, నేతలు సి.రాజు, ఏ.అశోక్, మోతిరం, మన్సూర్ అలీ, నియమత అలీ, మల్లేష్, రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, బి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జోతిష్య కోర్సును విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేసిన కె.పి. ఆస్ట్రాలజీ వ్యవస్థాపకుడు జి.వి. కృష్ణమూర్తి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కాలేజ్ ఆఫ్ కెపి ఆస్ట్రాలజీ ఆధ్వర్యంలో వారాసిగూడలోని ఆర్.కె.ఎం. బాంక్వెట్ హాల్‌లో ఫిబ్రవరి 14, 15 తేదీలలో కాన్వకేషన్-2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 2025-2026 సంవత్సరానికి సంబంధించిన జ్యోతిష్య కోర్సును విజయవంతంగా పూర్తి చేసినా 100 మందికి పైగా విద్యార్థులకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య జి.వి. క్రిష్ణ మూర్తి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా డా. సంగారం బాలసుబ్రహ్మణ్యం శర్మ "సింపుల్ రెమెడీస్" పై ప్రసంగించగా, తాడి కేదారినాథ గారు నాడి జ్యోతిష్యంలోని ముఖ్యాంశాలను వివరించారు. అలాగే ఎం.కె. విశ్వనాథ గారు జాతక విశ్లేషణలో సాధారణంగా జరిగే పొరపాట్లను విరవించగా, జనార్ధ ఠాకూర్ పంచాంగ ప్రాముఖ్యత మరియు దాని ఉపయోగాలను తెలిపారు. ఖగోళ జ్యోతిష్యం పై సచ్‌దేవ్ ప్రత్యేక ఉపన్యాసం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్య పండితులు పాల్గొని జ్యోతిష్యంలోని వివిధ పద్ధతులు, సూత్రాలు, ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులను అభినందించిన ఆచార్య జి.వి. కృష్ణమూర్తి నైతిక విలువలను పాటిస్తూ ప్రజలకు సేవ చేయాలని సూచించారు.

# కన్నుల పండువగా శివకేశవుల దివ్య కల్యాణం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి సర్కిల్ నేరేడ్ మెట్ వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వ దినాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించా రు. శివకేశవుల ఏకత్వాన్ని ప్రతిబింబించే శివ పార్వతుల కల్యాణం, శ్రవణ నక్షత్రాన్ని పుర స్కరించుకుని వేద పండితుల మంత్రోచ్చా రణల నడుమ తిరుకల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. ప్రభాత వేళలో నే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమైనాయి. శాస్త్రోక్త విధానంలో అభిషే కాలు, అర్చన, అనంతరం శివపార్వతుల దివ్య కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా వేద పండితులు శివకేశవుల కల్యాణ మహిమను, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను భక్తు లకు వివరించారు. హరిహర తత్వాన్ని చాటి చెప్పే ఈ ఉత్సవం ఆలయ ప్రాంగణాన్ని భక్తి పరవశంతో నింపింది. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవి తకాల సభ్యులు, దాతలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 500 మందికి పైగా భక్తులు కళ్యాణాన్ని దర్శించి శివకేశవుల అనుగ్రహాన్ని పొందారు. తీర్థప్రసా దాలు, అన్నప్రసాద వితరణ గావించారు. మహాశివ రాత్రి సందర్భంగా భక్తులకు చెరుకు రసం, రత్నపురి గడ్డ, పండ్లు, తీర్థప్రసాదాలు పంపి ణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇమ్మడి లక్ష్మీ నారాయణ చెరుకు రసం పంపిణీకి, ఇల్లెందుల సంతోష్ కజ్జూర్ పండ్లకు ఆర్థిక సహాయం అందజేశా రు. వారి సేవలను ఆలయ వర్గాలు అభినం దించాయి. మహాశివరాత్రి సందర్భంగా నిర్వ హించిన ఈ ఉత్సవం భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించిందని ఆలయ నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.

# మహా శివరాత్రి వేళ భక్తులకు లులు హైపర్ మార్కెట్ పండ్ల పంపిణీ




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని లులు హైపర్ మార్కెట్ భక్తులకు సేవా హస్తం చాపింది. కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-3లోని శ్రీ వర సిద్ధి వినాయక ఆలయం వద్ద ఉపవాస దీక్షలో పాల్గొన్న భక్తులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించింది. లులు హైపర్ మార్కెట్ రీజినల్ మేనేజర్ మహ్మద్ షరీఫ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ విశాల్ కుమార్ మాట్లాడుతూ, వివిధ రకాల పండ్లతో 2,500 ఫ్రూట్స్ బాక్సులు సిద్ధం చేసి భక్తులకు అందజేసినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక వేళలో సమాజానికి తోడ్పాటు అందించడం తమ సంస్థ ధ్యేయమని పేర్కొన్నారు. లులు గ్రూప్ సామాజిక బాధ్యతను కార్యరూపంలో చూపుతూ ఇలాంటి కార్యక్రమాలను తరచుగా చేపడుతుందని వారు వెల్లడించారు. గతంలో బసవతారకం ఆసుపత్రి వద్ద అన్నార్థులకు ఆహార పంపిణీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సంస్థకు సంతృప్తి కలగడమే కాక, ఇతరులకు కూడా ప్రేరణ కలుగుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో లులు హైపర్ మార్కెట్ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భక్తులు సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాద్‌లో అస్ట్రో న్యూమరాలజిస్ట్ స్వెట్టా జుమాని ప్రత్యేక సేవలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : న్యూమరాలజీ రంగంలో అగ్రగాములుగా పేరుపొందిన జుమానీలు 'సిటీ ఆఫ్ నిజామ్స్'గా ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ నగరంలో సేవలు అందించనున్నారు. 25 సంవత్సరాల విశిష్ట అనుభవంతో ఖ్యాతి గాంచిన అస్ట్రో న్యూమరాలజిస్ట్ స్వెట్టా జుమాని ఫిబ్రవరి 19 నుంచి 23 వరకు నగరంలో వ్యక్తిగత సంప్రదింపుల కోసం రానున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. సంఖ్యాశాస్త్రంపై విస్తృత అధ్యయనం మరియు అనుభవంతో దేశవ్యాప్తంగా విశ్వసనీయత సాధించిన ఆమె సేవలు నగరవాసులకు అందుబాటులోకి రానున్నాయి. ప్రముఖులు, వ్యాపారవేత్తలు, సినీ ప్రముఖులకు మార్గనిర్దేశం చేసిన స్వెట్టా జుమాని సంఖ్యాశాస్త్ర శక్తిని జీవన లక్ష్యాలతో అనుసంధానం చేయడంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. వ్యక్తిగత జనన తేదీలు, పేర్ల సంఖ్యా విలువలు, గ్రహాల ప్రభావాలను సమగ్రంగా విశ్లేషించి జీవన మార్గంపై స్పష్టతనిచ్చే విధంగా సూచనలు అందిస్తారు. వ్యాపారం, వృత్తి, సంబంధాలు, ఆరోగ్యం వంటి విభిన్న అంశాల్లో సమతుల్య నిర్ణయాలు తీసుకునేందుకు ఆమె మార్గదర్శకత్వం ఉపయోగపడుతుందని చెబుతున్నారు. హైదరాబాద్‌లో జరిగే ఈ వ్యక్తిగత కన్సల్టేషన్లు అపాయింట్‌మెంట్ ద్వారానే నిర్వహించబడతాయని నిర్వాహకులు తెలిపారు. నగరంలో ఒకరితో ఒకరు ప్రత్యక్షంగా కలుసుకుని సందేహాలకు సమాధానాలు పొందే ఈ అవకాశాన్ని ఆసక్తి గల వారు వినియోగించుకోవాలని సూచించారు. ముందస్తు నమోదు తప్పనిసరిగా ఉండనుంది. అపాయింట్‌మెంట్ కోసం 95031 93210, 90119 64714 నంబర్లను సంప్రదించవచ్చు. పరిమిత స్థానాలు మాత్రమే అందుబాటులో ఉన్నందున ఆసక్తి గల వారు ముందుగానే సంప్రదించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# భక్తులకు పండ్లు,గ్లూకోస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన పిట్టల నాగరాజు

## ఈశ్వరుని ఆశీస్సులతో ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలి : పిట్టల నాగరాజు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : పరమశివుడు ఆశీస్సులతో ప్రజలు అందరూ ఎల్లవేళలాదసంతోషంగా ఉండాలని వినాయక్ నగర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నేత పిట్టల నాగ రాజు ఆకాంక్షించారు. శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం వినాయక్ నగర్ 185 డివిజన్ లోని శివాల యంలో ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు, ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా తన స్వంత డబ్బులతో ఆలయం వద్ద శివారాధన చేస్తూ ఉపవాసం ఉన్న 1000 మందికి పైగా భక్తులకు తక్షణ శక్తి కోసం టాటా గ్లూకోస్ ప్యాకెట్లు, అరటి పండ్లును పంపిణి చేశారు. ఈ సందర్భంగా పిట్టల నాగ రాజు మాట్లాడుతూ...మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు స్పూర్తితో ఎన్నో సంవత్సరాలుగా తాను పేదలకు ఉప యోగపడే సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగాగానే శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు గ్లూకోస్ ప్యాకెట్లు, అరటిపండ్లు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, పీఎన్ ఆర్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.



## అలరించిన 'హనుమద్దాసు' పౌరాణిక పద్యనాటకం



కూకట్ పల్లి మేజర్ న్యూస్: మన్యంకొండ శ్రీ లక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం రాత్రి నిర్వహించిన 'హనుమద్దాసు' పౌరాణిక, చారిత్రక పద్యనాటకం భక్తులను విశేషంగా అలరించింది. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పాలమూరు కళా విపంచి కళాకారులు ప్రదర్శించిన ఈ నాటకం ఆలయ ప్రాంగణంలో భక్తి పరవశాన్ని నింపింది. రాత్రి 8 గంటల నుంచి అర్ధరాత్రి వరకు సాగిన ప్రదర్శనను వీక్షించిన భక్తులు తన్మయత్వంతో మునిగిపోయారు. పద్య గానం, భావ వ్యక్తీకరణ, వేదిక విన్యాసాలు ప్రేక్షకులను ఆకట్టుకోగా, కరతాళ ధ్వనులతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ మధుసూదన్, అర్చక స్వాములు కళాకారులను అభినందించి ఆశీస్సులు అందజేశారు. అనంతరం నాటక బృందాన్ని సన్మానించారు. నాటకంలో వెంకటేశ్వరునిగా పరుషోత్తమాచారి, పద్మావతిగా సురభి ప్రియాంక, హనుమద్దాసుగా గుంపుల సుదర్శన్ (దర్శకుడు), వెంకయ్యగా నారాయణస్వామి తమ నటనా, గాన ప్రావీణ్యంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

# అభినందన!!



చిక్కడపల్లి గ్రంథాలయము ఉద్యోగి ఏ.అశోక్ కుమార్- లక్ష్మి దంపతుల 25,వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా లైబ్రరీ ఆవరణలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యదర్శి పద్మజతో పాటు ఉద్యోగులు అశోక్ దంపతులను ఆశీర్వదించారు. ఏ.పవన్ ఏ.ప్రణవ్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు : ముషీరాబాద్ మేజర్ న్యూస్

## డైరీ ఆవిష్కరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిందీ ప్రచార సభ, హైదరాబాద్ రూపొందించిన 2026 సంవత్సర డైరీని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హిందీ ప్రచార సభ హైదరాబాద్ అధ్యక్షుడు ప్రొఫెసర్ చంద్రదేవ్ కావ్డే, జనరల్ సెక్రటరీ, కేంద్ర సహకార , ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం హిందీ సలహాకార సమితి సభ్యుడు ఎస్.గైబువల్లితో కూడిన ప్రతినిధుల బృందం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర సహకార,ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ హిందీ సలహాకార సభ్యులు ఎస్. గైబువల్లి మంత్రికి హిందీ ప్రచారసభ, హైదరాబాద్ కార్యకలాపాల గురించి సంపూర్ణంగా వివరించడం జరిగినది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సభ హైదరాబాద్ పరీక్ష సంచాలకులు ప్రొ. సురేష్ పురీ, విశేష అధికారి, కేంద్ర బొగ్గు, గనుల శాఖ భారత ప్రభుత్వ హిందీ సలహాకార సమితి సభ్యులు శృతికాంత్ భారతి, రిజిస్ట్రార్ శంకర్ సింగ్హా గూర్, తెలంగాణ హిందీ ప్రచార సభ సెక్రటరీ ఏ.కె. రాజు, హిందీ ప్రచార సభ నామ్ దేవ్ వాగ్వాడె, కె.వెంకటేశ్వర్, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారీస్ మెహిదీపట్నం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ముగిసిన ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రదర్శన కార్యక్రమం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని బ్రహ్మకుమారీస్ మెహిదీపట్నం శాఖ ఇన్‌ఛార్జ్ మాధవి దీదీ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ చౌరస్తాలోని హార్మోని హౌస్ ప్రాంగణంలో “ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రదర్శన” రెండు రోజుల కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా ముగిసింది. ఈ సందర్భంగా భక్తులు తరలివచ్చి, ద్వాదశ జ్యోతిర్లింగాలను ఎంతో భక్తితో దర్శించుకున్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీత్ పాలీ ప్లాస్ట్ గ్రూప్ కంపెనీస్ చైర్మన్ భుపేందర్ సంఘీ,ఎం.డి. సవితా సంఘీలు పాల్గొని,ద్వాదశ జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్రాంచ్ ఇన్‌ఛార్జ్ మాదవి దీదీ భక్తులనుద్దేశించి మాట్లాడుతూ మన దేహంలోనున్న ఆత్మతో సంబంధం పెట్టుకోవాలని,శరీరం మనకు ఏప్పటికి శాశ్వతంకాదని, ఆత్మకు మరణంలేదని,మన హృదయంలోనున్న ఆత్మను దర్శించుకోవాలంటే,అందుకు మెడిటేషన్ చేయాలన్నారు. కలియుగంలో అలుముకున్న అజ్ఞానం, అంధకారాన్ని తొలగించి జీవితంలో జ్ఞానం నింపాలన్నదే సంస్థ ప్రయత్నంలోని అంతర్యమన్నారు. నిత్య జీవితంలోని అశాంతి, దుఃఖాలను తొలగించి కర్మేంద్రియాలపై కట్టడి పెంచి బలహీనతలను రూపుమాపలన్నదే సంస్థ ప్రత్యేకతన్నారు. ప్రదర్శనలో ఉంచి ద్వాదశ జ్యోతిర్లింగాలను ప్రత్యక్షంగా వీక్షించి దర్శించుకుని,ఈశ్వరీయ జ్ఞానం,ధ్యానంద్వారా నిత్య జీవితంలో సుఖ,శాంతులు పొందాలని, భగవత్ కృపను పొందాలని భవిష్యత్తు ఉజ్వలంగా కావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ ప్రదర్శనలో ప్రధానంగా సోమనాథ్, మల్లికార్జున, మహాకాళేశ్వర్, వైద్యనాథ్,భీమా శంకర్, ఘృష్ణేశ్వర్,కేధార్‌నాథ్, త్రయంబకేశ్వర్, విశ్వనాథ్, నాగేశ్వర్,రామేశ్వర్ జ్యోతిర్లింగాలను ఏర్పాటు చే సి,భక్తులు ఎంతో భక్తిభావంతో దర్శించుకునే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ భక్తులు,శివ భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# శివోహం... ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కళ్యాణం



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. మహాశివరాత్రి పర్వదినమును పురస్కరించుకొని శివాలయాలు శివోహం, ఓం సమహ శివాయ నామస్మరణతో మారుమ్రోగాయి. రహ్మత్‌నగర్ డివిజన్ బంగారుమైసమ్మ దేవాలయం వద్ద కొలువుదీరిన శ్రీ భక్త మార్కెండేయ శివాలయంలో ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించారు. ఉదయం 4 గంటల నుండి రుద్రాభిషేకం, అభిషేకాలు సమర్పించిన భక్తులు రాత్రి అంగరంగ వైభవంగా జరిగిన శివపార్వతుల కళ్యాణంలో పాల్గొని భక్తి పారవస్యంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రవిందర్, శేఖర్, రంగయ్య, ఆలయ పూజారి గోపాల్, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు ఆధ్యాత్మిక బలాన్ని అందించే ఏడుపాయల దుర్గ భవాని : మాజీ డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజలకు ఆధ్యాత్మిక బలాన్ని అందించే ఏడుపాయల దుర్గ భవాని అమ్మవారు అని, ఆ తల్లి అనుగ్రహం ఉంటే అన్ని ఉన్నట్లేనని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. సోమవారం ఏడుపాయల దుర్గ భవాని ఆలయాన్ని నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ దర్శించుకున్నారు. ఆయనతో పాటు శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, బొబ్బ శ్రీనివాస్, హరి నారాయణ, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ధనరాజ్ యాదవ్ మాట్లాడుతూ ఏడుపాయల దుర్గ భవాని అమ్మవారి క్షేత్రం తెలంగాణలో ప్రసిద్ధి చెందిన పవిత్ర స్థలమని పేర్కొన్నారు. భక్తుల కోరికలను తీరుస్తూ ప్రజలకు ఆధ్యాత్మిక బలాన్ని అందించే ఈ ఆలయాన్ని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఐశ్వర్యసంపదలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## వారాసిగూడలో ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: వారాసిగూడ చౌరస్తాలో స్థానక గంగపుత్ర సంఘం వారు ఏర్పాటు చేసిన మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా సికింద్రాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్ పాల్గొని అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్, డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్, గంగపుత్ర సంఘం నాయకులు దేశబోయిన రఘు, కట్కూరి రమేష్, పాక మూర్తి, కూర శంకర్, కంటి హరినాథ్, మద్దెర్ల కిరణ్, సంపత్, అగుల్ల శ్రీను, ఉపేందర్

## మహాశివరాత్రి సందర్భంగా అన్న ప్రసాద వితరణ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ సర్కిల్ 7వ డివిజన్ పరిధిలో 191ఎన్టీఆర్ నగర్ లో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ బాలా త్రిపురసుందరి దేవి సమేత విశ్వేశ్వర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల దేవస్థానం, 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో సోమవారం దేవస్థానంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజల్లో నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలపై స్వామి దీవెనలు తప్పక ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ వార్డ్ సభ్యులు కూరాకుల రాము, ఆవుల రాము యాదవ్, శ్రీ బాలా త్రిపురసుందరి దేవి సమేత విశ్వేశ్వర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల దేవస్థానం కమిటీ సభ్యులు, 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సంగీత గాత్ర, వాయిద్య నాట్య ప్రదర్శనలు






రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 16 :మహాశివరాత్రి పురస్కరించుకొని స్వరభారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివోహం పేరిట సంగీత గాత్ర, వాద్య, నాట్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు గాడేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుండి విద్యార్థులతో శివోహం పేరిట కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా కార్యక్రమంలో చాలా ఉత్సాహకరంగా పాల్గొంటారని పేర్కొన్నారు. విద్యార్థులు వేణువు, వయొలిన్, మృదంగం, తబల వాద్యాలతో, భరతనాట్యం, కూచిపూడి నృత్యాలతో శివనామాన్ని స్మరిస్తూ.. ప్రదర్శించిన పలు ప్రదర్శనను ఆకట్టుకున్నాయి. గాడేపల్లి శ్రీనివాస్ పాడిన శివోహం, శివ తాండవ స్తోత్రం అందరినీ మంత్రముగ్ధులను చేసింది. కార్యక్రమంలో ప్రముఖ కర్ణాటక సంగీత గురువు పద్మావతి, ప్రముఖ ఆస్ధానమీ విద్వాన్ ఆంజనేయులు ,ఫౌండేషన్ డైరెక్టర్ గాడిపల్లి సంధ్య , సంస్థ సభ్యులు దివ్య, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# మహా శివరాత్రి సందర్భంగా ఏకాంబరేశ్వర ఆలయంలో పూజలు

▶▶ ప్రత్యేక పూజలు నిర్వహించిన సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం రమేష్ ▶▶ హాజరైన పిఎసి చైర్మన్ ఆరికపూడి గాంధీ
▶▶ ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ ▶▶ ఆలయ కమిటీ చైర్మన్ పివి శ్రీ రమణ









కూకట్ పల్లి, మేజర్ న్యూస్: మహా శివరాత్రి పర్వ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆసియాలోని అతిపెద్ద కాలనీగా పేరొందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని కామాక్షి సమేత ఏకాంబరేశ్వర దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ శర్మచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి డాక్టర్ ఎం రమేష్ కు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి ఆయనచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఏసీ చైర్మన్ ఆరికపూడి గాంధీ, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు వి. చిన్న శ్రీశైలం యాదవ్, కపిల్ రాజ్, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరమశివుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఏకాంబరేశ్వరుని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పివి శ్రీ రమణ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసిపి రవి కిరణ్ రెడ్డి, కె.పి.హెచ్.బి. సీఐ రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ శ్యామల రాజు, జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ కేశిరాజు రాంప్రసాద్, తెలంగాణ శాఖ ఉపాధ్యక్షులు విద్య వెంకట్, ప్రధాన కార్యదర్శి చంద్రహాస్ ఇప్పలపల్లి, గాయత్రి మూర్తి, సీనియర్ జర్నలిస్ట్ హేమ సుందర్, వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు సాంబయ్య, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ పిడికిటి గోపాల్ చౌదరి, శ్రీకాంత్,సతీష్, ప్రసాద్, ఆది నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# రామ్‌మోహన్‌రావుకి బంగారు పతకం



మణికొండ , మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16): మణికొండ బాల్ బ్యాడ్మింటన్ రామ్‌మోహన్‌రావు ఫిబ్రవరి 12 నుండి 15వరకు మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరిగిన ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ 45వ నేషనల్ మీట్ లో పాల్గొన్నారు. పలు రాష్ట్రాలతో జరిగిన ఆటల పోటీలలో ఎన్నో పథకాలను సాధించిన రామ్‌మోహన్‌రావు నేషనల్ మీట్‌లో 70 పై చిలుకు వయసు కలిగిన ఆట గాళ్లకు జరిగిన షాట్పుట్‌లో పాల్గొని బంగారు పతకాన్ని కైవసం చేసుకోవడమే కాకుండా 50కె నడక పోటీలలో సిల్వర్ మెడల్ సాధించడంతో మణికొండ బాల్ బ్యాడ్మెంటిన్ ఆసోసియేషన్ ముఖ్యసలహదారుడు అందె లక్ష్మణ్‌రావు, కోశాధ్యక్షుడు హరి హరనాథ్‌రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

# స్పందించిన అధికారులు



మణికొండ , మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16): నెక్నాంపూర్ డివిజన్ పుప్పాలగూడలోని బాలాజీనగర్ పార్కును అసంపూర్తిగా వదిలిన సందర్భంగా చిన్న పిల్లలు ఆడుకునేటప్పుడు గాయాల పాలవుతున్నారని, పార్కు మొత్తం చెత్తా చెదారంతో నిండి ఉన్నదని స్థానికులు బిఆర్ఎస్ నాయకులకు పిర్యాదు చేయగా అట్టి స్థలాన్ని పరిశీలించి అధికారులకు వివరించి పిర్యాదు చేశారు. అధికారుల వెంటనే స్పందించి పార్కుకి వచ్చేవారికి ఇబ్బందులు కలుగకుండా పరికరాలను సరిగ్గా అమర్చి ఆటస్థలాన్ని చదుకు చేయంచడానికి ఇసుకను తెప్పించారు. అధికారులు సమస్యపై స్పందించి అందరికి అనుగూనంగా స్థలన్ని చదునుచేసినందుకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుంభగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, రాజ్‌కుమార్, గుట్టమీది నరేందర్, రాజ్‌కుమార్, అందె లక్ష్మణ్‌రావు, భానుచందర్ , బొడ్డు శ్రీధర్, అష్పక్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ రియల్ హీరో

▶▶ రాజకీయాల్లో సిద్ధాంతానికి కట్టుబడి పని చేస్తున్నారు ▶▶ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో అధికారం బిజెపిదే ▶▶ దానికి తాజా ఉదాహరణ కరీంనగర్ మేయర్ పీఠం దక్కించుకోవడమే
▶▶ అందరూ కష్టపడి పని చేస్తే జిహెచ్ఎంసి, మల్కాజ్ గిరి, సైబరాబాద్ లు సైతం కాషాయం మయమే
▶▶ రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి



హైదరాబాద్, మేజర్ న్యూస్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రియల్ హీరో అని రంగారెడ్డి జిల్లా బిజెపి అర్బన్ ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై కాషాయం జెండా ఎగురవేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నమ్మిన సిద్ధాంతాన్ని కట్టుబడి కరీంనగర్ మేయర్ పదవి దక్కించుకునేందుకు చిత్తశుద్ధితో పని చేశారన్న. పట్టిన పట్టు విడవకుండా కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయం జెండా రెపరెపలాడించాలని అన్నారు. కరీంనగర్ మేయర్ పీఠంపై మేయర్, డిప్యూటీ మేయర్లుగా బిజెపి కార్పొరేటర్ లను ఎన్నుకోవడం సందర్భంగా మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ లో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక అనంతరం నూతనంగా ఎన్నికైన మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కార్పొరేటర్లతో కలిసి మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డితోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలన్నీ ఒక్కటి కావడానికి కారణమేంటి? ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఫాంహౌజ్ వేదికగా కుట్రలు ఎందుకు చేశారు? ఎవరిపై మీ కోపం? కాంగ్రెస్ గెలిచింది 14 సీట్లు, ఎంఐఎం గెలిచింది 3 సీట్లు, బీఆర్ఎస్ గెలిచింది 9 సీట్లు... అన్నీ కలుపుకున్నా 26 సీట్లు మాత్రమే. మ్యాజిక్ ఫిగర్ దాటనే లేదు. ఇవన్నీ తెలిసి ఎందుకు బీజేపీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. మీ చీకటి ఒప్పందాలేమిటి? మేయర్, డిప్యూటీ మేయర్ లకు అభినందనలు తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎన్నో ఏళు ్లగా కల కన్నం. ప్రజలంతా ఎదురు చూశారన్నారు. భవిష్యత్తులో జరిగే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు మల్కాజ్ గిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లను బిజెపి కైవసం చేసుకోవడం ఖాయం అన్నారు.

# అన్ని రంగాలలో గ్రామాభివృద్ధి

★సర్పంచ్ మండల కృష్ణ ★గ్రామ మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన




కందుకూరు, మేజర్‌న్యూస్( ఫిభ్రవరి 16): గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ప్రథమ కర్తవ్యమని సర్పంచ్ మండల కృష్ణ తెలిపారు. మండలంలోని కొత్తూరులో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామ మహిళా సమాఖ్య భవనానికి సోమవారం గ్రామ పంచాయతీ పాలకవర్గంతో కలిసి శంకుస్థాపన చేశారు.సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామాన్ని విడతల వారిగా అభివృద్ధికి కృషి చేస్తామని, మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఈశ్వరి, ఉపసర్పంచ్ రవికుమార్‌రెడ్డి, వార్డు సభ్యులు మీగడి రాధిక,అంబటి స్వప్న, జంగిలి శంకర్,పోతుగంటి సుజాత,బొక్క శేఖర్‌రెడ్డి,నత్తి రమేష్, సాతూరి రమాదేవి,ఈర్లపల్లి దయానంద్, తరుణ్, నాయకులు యాదగిరిగౌడ్,ప్రభాకర్ గౌడ్,పి.ఆనంద్, ఏ.కృష్ణ, యాదగిరి ముదిరాజ్, వినోద్ కుమార్, రాజేందర్,ప.రాజు, యం.ఆనంద్,బి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రమణీయం...కమనీయం...శివపార్వతుల కళ్యాణం...

కొందుర్గు, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 16): మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవాలయంలో శివరాత్రి ని పురస్కరించుకొని సోమవారం శివపార్వతుల కళ్యాణాన్ని రమణీయం...కమనీయంగా అంగరంగ వైభవంగా, భక్తి శ్రద్దలతో నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా ఆదివారం ఉపవాసాలు ఉన్న భక్తులు, రాత్రంతా భజనలు, అభిషేకాలు చేస్తూ జాగరణ చేశారు. సోమవారం తెల్లవారుజామునే ఆయా గ్రామాల్లోని శివాలయాలకు చేరుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో మహారుద్ర హోమం, చండీ హోమాలను నిర్వహించారు. అనంతరం శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా పండితులు శివపార్వతుల కళ్యాణ కథను వివరించారు. హిందూ సాంప్రదాయంలో శివపార్వతులు కళ్యాణానికి అత్యంత పవిత్రత ఉందని, పార్వతీదేవి తన కఠోర తపస్సుతో శివుడిని మెప్పించి, మహాశివరాత్రి పర్వదినాన శివుడిని పెండ్లాడిందని తెలిపారు. శక్తి, శివుల ఏకత్వాన్ని చాటిచెప్పే వీరి కళ్యాణం లోక కళ్యాణానికి, సృష్టి సమతు ల్యతకు ప్రతీకగా భావిస్తారని పండితులు తెలిపారు. భక్తులు శివపార్వతులు కళ్యాణం అనంతరం తమ ఉపవాసాలు విరమించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం మండల కేంద్రంలో శివ పార్వతుల శోభయాత్రను పుం ్వీధుల గుండా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు కె రాములు గౌడ్, కె లక్ష్మయ్య గౌడ్, చెవెళ్ల కృష్ణయ్య, బోయ నర్సింలు, కోమరబండ శ్రీశైలం, కె కృష్ణయ్య గౌడ్, ఎస్ యాదగిరి, కె బాలకృష్ణ, ఈసరి సత్యనారాయణ, కె నరేష్ గౌడ్, పూజారులు రవి, భరత్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ జయంతి కార్యక్రమానికి ఆహ్వానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: హిందూ ఏకతా యూత్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీ లో నిర్వహించనున్న ఛత్రపతి శివాజీ జయంతి కార్యక్రమానికి హాజరు కావాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం వారు, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావుని మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సందిల్ల రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన ఛత్రపతి శివాజీ జయం తి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నామని చెప్పారు. అదే విధంగా పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ జరుపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేరేడ్ మెట్ డివిజన్ ప్రెసిడెంట్ ఆదిత్య, ఆకారం సాయి, శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోన్‌లో ప్రజావాణి కార్యక్రమం... 24 వినతులు స్వీకరణ

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోన్ పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జోనల్ కార్యాలయం తోపాటు శేరిలింగంపల్లి , మియాపూర్, నార్సింగ్,అమీన్‌పూర్ సర్కిల్ కార్యాలయాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మొత్తం 24 వినతులు అందాయి. వాటిలో జోనల్ కార్యాలయం లో 5, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 8, మియాపూర్ సర్కిల్ కార్యాలయంలో 5, నార్సింగ్ సర్కిల్ కార్యాలయంలో 3 అమీన్‌పూర్ సర్కిల్ కార్యాలయంలో 3 వినతులు నమోదయ్యాయి. ప్రజలు ప్రధానంగా పట్టణ ప్రణాళిక, పన్ను మరియు ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించిన సమస్యలను వినతిపత్రాల రూపంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రతి వినతిని అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.




సమస్యల పై క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టి, తీసుకున్న చర్యల వివరాలను సంబంధిత ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

# అత్తాపూర్‌లో అడ్వకేట్ హత్యపై న్యాయవాదుల ఆగ్రహం

## విధులు బహిష్కరించి మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు ప్రాంగణంలో నిరసన



సోమాజిగూడ /మేజర్ న్యూస్: అత్తపూర్ చింతల్‌మెట్‌లో తన కార్యాలయంలోనే అడ్వకేట్ మహ్మద్ ఖదీర్‌పై జరిగిన దారుణ దాడి, హత్య ఘటనపై మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టుల బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. న్యాయవాది వృత్తిపై వరుసగా జరుగుతున్న దాడులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోమవారం కోర్టు పనులను బహిష్కరించి నిరసన చేపట్టారు. ఉదయం మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు సముదాయంలో పెద్ద సంఖ్యలో న్యాయవాదులు సమావేశమై ఖదీర్ హత్యను ఖండిస్తూ నినాదాలు చేశారు. న్యాయవాదుల భద్రతకు ప్రత్యేక చట్టం వెంటనే తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి కిశోర్ మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవాదులపై దాడులు సమాజానికి చెడు సంకేతమని, న్యాయ వ్యవస్థకు ముప్పు అని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి ఎన్.వి.రమణ గౌడ్ మాట్లాడుతూ, అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యక్షులు రవీందర్ చంద్ర మోహన్‌తో పాటు కార్యవర్గ సభ్యులు సంఘీభావం ప్రకటించారు. నిరసనలో వేణు గోపాల్ , బాల్ రాజ్ గౌడ్, ఎం.డి. హనీఫ్ ఖాన్, యాదగిరి ,గంప గంప వెంకటేశం, రాజ్‌కుమార్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు. హత్యకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, న్యాయవాదుల భద్రతకు కోర్టు ప్రాంగణాలు, కార్యాలయాల వద్ద భద్రతా చర్యలు పెంచాలని డిమాండ్ చేశారు. ఇటీవలి నెల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోనూ న్యాయవాదులపై దాడులు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో న్యాయవాదుల భద్రత కోసం సమగ్ర విధానం అవసరమని బార్ ప్రతినిధులు పేర్కొన్నారు. న్యాయవాదులపై దాడులు ఆగకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# 64 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా హైదరాబాద్‌లో ఐసీసీఏ గ్లోబల్ సమ్మిట్ 2027

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 2027 జనవరిలో హైదరాబాద్ నగరం లో ఇంటర్నేషనల్ కొరేటెడ్ కేస్ అసోసియేషన్ (ఐసీసీఏ) నిర్వహించే ద్వైవార్షిక గ్లోబల్ సమ్మిట్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. 64 ఏళ్ల ఐసీసీఏ చరిత్రలో ఈ ప్రతిష్ఠాత్మక సమ్మిట్ భారతదేశంలో నిర్వహించబడటం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇదే సమయంలో భారత్ ఐసీసీఏ చైర్ బాధ్యతలు స్వీకరించడం ఈ ఘట్టాన్ని మరింత విశిష్టంగా నిలబెడుతోంది. ఇది తెలంగాణకు, అలాగే దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న కొరగేటెడ్ ప్యాకేజింగ్ పరిశ్రమకు ఒక చారిత్రాత్మక మైలురాయి. ఈ విషయాన్ని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ లో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఐసీసీఏ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ చైర్మన్ ఎంఎల్ అగర్వాల్ , బోర్డ్ ఇండియా డైరెక్టర్ అంకిత్ అగర్వాల్‌లు మాట్లాడుతు ఈ సమ్మిట్‌కు సంబంధించి కర్టెన్ రైజర్ కార్యక్రమం 2026 ఫిబ్రవరి 18న హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం హైటెక్స్ లో జరుగుతుందని, . ఇందులో ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీధర్



బాబు, ఆ మంత్రిత్వ శాఖా కార్యదర్శి సంజయ్ కుమార్ హాజరు కానున్నారన్నారు. 1961లో స్థాపించబడిన మరియు అమెరికాలో ప్రధాన కార్యాలయం కలిగిన ఐసీసీఏ ప్రపంచవ్యాప్తంగా కొరగేటెడ్ ప్యాకేజింగ్ పరిశ్రమకు ప్రాతినిధ్యం వహించే అగ్రగామి సంస్థ. పర్యావరణహిత, రీసైకిల్ చేయగల మరియు నూతన ఆవిష్కరణలతో కూడిన ప్యాకేజింగ్ పరిష్కారాలను ప్రోత్సహించడం దీని ప్రధాన లక్ష్యం. గా ఉంది. ఈ నేపథ్యంలో 2027 జనవరిలో హైదరాబాద్‌లో మూడు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. ఇవి నగరాన్ని గ్లోబల్ ఎకో-ఫ్రెండ్లీ ప్యాకేజింగ్ కేంద్రంగా నిలబెడతాయి. ఈ పరిణామాలు తెలంగాణ మరియు హైదరాబాద్‌ను గ్లోబల్ ఇండస్ట్రియల్ మ్యాప్‌పై నిలబెడుతున్నాయి. ఐసీసీఏ గ్లోబల్ సమ్మిట్ 2027 ఆతిథ్యం ద్వారా భారత్ సస్టైనబుల్ ప్యాకేజింగ్ రంగంలో అంతర్జాతీయ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఈ చారిత్రాత్మక కార్యక్రమం పరిశ్రమకు కొత్త అవకాశాలు, ఆవిష్కరణలు మరియు అంతర్జాతీయ సహకారానికి దారితీయనుంది.

## రాగ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ మహా శివరాత్రి వేడుకలు!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, రాగ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ రాగ రంజని ఆధ్వర్యంలో అకాడమీ యొక్క 23వ సాంస్కృతిక కార్యక్రమం హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభ, చిక్కడపల్లిలో విజయవంతంగా నిర్వహించబ డింది. విద్యార్థులు పరమశివుని వేషధారణలో భక్తి పరమైన నృత్యాలను ప్రదర్శించగా, రాగ రంజని స్వయంగా శివ భక్తి గీతాలను ఆలపించి కార్యక్రమానికి ఆధ్యాత్మిక వాతావరణాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి మోహన కృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించగా, గాయకుడు బాపిరాజు సంగీత సహకారం అందించారు. ఈ కార్యక్రమాన్ని పరమశివునికి అంకితం చేస్తూ, తల్లిదండ్రులు మరియు విద్యార్థుల ఆశయాలు, ప్రార్థనలు నెరవేరాలని ఆకాంక్షించారు.



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు తుమ్మల వెంకటేష్ యాదవ్ ఆదివారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు దేవాలయా లను ఆయన దర్శించుకున్నారు. శివలింగానికి పాలభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ ఆలయాల వద్ద ఆయన భక్తులకు, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరిగిరి రాజు, డివిజన్ అధ్యక్షుడు వైనాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

**-మల్కాజిగిరి, మేజర్ న్యూస్**





ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మౌలాలి డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాందాసు రాజు ముదిరాజ్ శివాలయాన్ని సందర్శించి, శివలింగానికి పాలభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు, స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. స్వీకరించారు. ఈ సందర్భంగాశివరాత్రి జాగారం చేస్తున్న భక్తులకు ఆ పరమ శివుడు ఆశీస్సులు లభించాలని, ఆయన దయతో ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటూ, మౌలాలి డివిజన్ ప్రజలకు మహాశివరాత్రి శు భాకాంక్షలు తెలిపారు

**-మల్కాజిగిరి, మేజర్ న్యూస్**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం మౌలాలి డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వంశీ ముదిరాజ్ శివాలయాన్ని సందర్శించి, శివలింగానికి పాలభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు, మౌలాలి డివిజన్ ప్రజలకు ఆయన మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు

**-మల్కాజిగిరి, మేజర్ న్యూస్**